
జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :11 పేజీలు 8 వెల : 5 శనివారం 04 అక్టోబర్ 2025

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్
UM TV
Contact : 94401 40418, 63038 17489





## అందరం కలసి ఉండాలన్నదే
# అలయ్ బలయ్

కులమతాలతో విడదీసి పబ్బం గడుపుకోవాలనుకుంటే కుదరదు
ఎక్కడో ఏదో జరిగిందని ..ఇక్కడా జరుగుతుందటే పొరపాటు
భిన్నత్వంలో ఏకత్వం మన బలం అన్న వెంకయ్య
దత్తాత్రేయ, బండారు విజయలక్ష్మిలకు అభినందన

2లో..

చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం ముదావహమని పేర్కొంటూ దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు వెంకయ్యనాయుడు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు.



2లో..

## పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ
ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా
కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



2లో..

## దామోదర్ రెడ్డికి సిఎం రేవంత్ నివాళి
కాంగ్రెస్ పెద్ద నాయకుడిని కోల్పోయిందని వెల్లడి



2లో..

## రష్యా వాణిజ్య మిత్రులపై ట్రంప్ పెత్తనం
భారత్ తమకు మంచి మిత్రదేశమన్న పుతిన్
అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గదద్దని హితవు



## ఏడుపాయలలో తగ్గని మంజీరా ఉధృతి

మెదక్: మెదక్ జిల్లా ఏడుపాయలలో మంజీరా నది ఉధృతి కొనసాగుతోంది. దీంతో వన దుర్గామాత ఆలయాన్ని ఆనుకుని భారీగా వరదనీరు ప్రవహిస్తోంది. రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి నిత్య పూజలు చేస్తున్నారు. వనదుర్గ ఆనకట్ట నుంచి 1.09లక్షల క్యూసెక్కుల వరదనీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దసరా సందర్భంగా భక్తులు రాకుండా కట్టడి చేశారు. నది పరివాహకం నుంచే భక్తులు దండాలు పెట్టుకుని వెళ్లారు.



2లో..

## కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్
తమిళనాడు నార్త్ జోన్ ఐజీ అస్రాగార్గ్ నేతృత్వం
రాష్ట్ర, జాతీయ హైవేలపై రాజకీయ పార్టీల సభల నిషేధం
మద్రాస్ హైకోర్టు కీలక ఆదేశాలు



2లో..

## పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తే గట్టి సమాధానం
ప్రపంచపటంలో పేరు లేకుండా చేస్తాం
ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరిక





## జలవనరుల శాఖ పనులకు కేబినేట్
# గ్రీన్ సిగ్నల్

**ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15వేల ఆర్థిక సాయం**
**విజయవాడ సింగ్ నగర్‌లో నేడు సిఎం చంద్రబాబుశ్రీకారం**
**అమరావతిలో ఇక భూ సేకరణ ద్వారా భూముల సమీకరణ**

అమరావతి: ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15వేల ఆర్థిక సాయం అందించే పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం లాంఛనంగా ప్రారంభించనున్నారు. విజయవాడ సింగ్ నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ఈ పథకాన్ని సీఎం ప్రారంభిస్తారు. ఈ మేరకు పథకం ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశమై 20 అజెండా అంశాలపై చర్చించింది. ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ హబ్స్ (లిఫ్ట్) పాలసీ 2024–29 అనుబంధ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జలవనరుల శాఖకు సంబంధించి వివిధ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కారవాన్ పర్యాటకానికి, అమృత్ పథకం 2.0 పనులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతికి భూసేకరణ విషయంలో కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇవ్వని భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు ఆమోదం తెలిపింది. అమరావతిలో వివిధ పనుల వేగవంతానికి స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పీవీ) ఏర్పాటుకు ఆమోదముద్ర వేసింది. అమరావతి సహా రాష్ట్రవ్యాప్తంగా పలు సంస్థలకు భూకేటాయింపుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. కుష్ఠు వ్యాధి పదం తొలగించేందుకు వీలుగా చట్టసవరణ చేయాలని నిర్ణయించింది. విద్యుత్ శాఖకు సంబంధించి పలు ప్రతిపాదనలకు, కార్మిక చట్టాల్లో పలు సవరణల ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించింది. అలాగే, రాజధాని నిర్మాణం లో మరో కీలక ముందడుగు పడింది.రాజధాని అమరావతి కోసం భూ సేకరణ కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. భూములు ఇవ్వని కొందరు రైతుల నుంచి భూసేకరణ చట్టం 2013 ద్వారా భూములు తీసుకోవాలని కేబినెట్. లో నిర్ణయం తీస్కున్నారు మేరకు ఏపీ క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

అమరావతిలో పనుల కోసం ఎస్‌పీవీ ఏర్పాటుకు ఆమోదం లభించింది. పలు సంస్థలకు భూ కేటాయింపులు చేసేందుకు కేబినెట్ ఆమోదించింది. అలాగే, కార్మిక చట్టాల్లో పలు సవరణల ప్రతిపాదనలకు సైతం మంత్రి మండలి ఆమోదం లభించింది.

## ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడరాదు
వారిని నియంత్రించే పని మంత్రులదే
కేబినేట్ భేటీ ముగిసాక పలు అంశాలపై బాబు వివరణ

అమరావతి:అసెంబ్లీలో కొందరు ఎమ్మెల్యేలు ఇష్టారీతిన మాట్లాడారు.. వారిని నియంత్రించాల్సిన బాధ్యత ఇన్‌ఛార్జి మంత్రులదేనని సీఎం చంద్రబాబు అన్నారు. ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జి మంత్రుల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత పలు అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. శాఖాపరంగా ఎలాంటి విమర్శలొచ్చినా గట్టిగా స్పందించాలి. చరిత్రలో తొలిసారి 93శాతం రిజర్వాయర్లు నింపాం. విజన్-2047లోని 10 సూత్రాల్లో ఇదో కీలక పరిణామం. పూర్వోదయ పథకం ద్వారా ఉద్యాన, ఆక్వా రంగాల్లో రాష్ట్రానికి రూ.65వేల కోట్లు వచ్చే అవకాశముంది. అన్ని ప్రాంతాల్లోనూ విజయవాడ ఉత్సవ్ తరహాలో ఈవెంట్లు పెట్టాలి.



2లో..

## అమరావతి నిర్మాణంలో కీలక ముందడుగు
భూసేకరన ద్వారా అవసరమైన భూముల సేకరణ
అమిడ్యాల లిఫ్ట్ స్కీమ్ పనులకు కేబినెట్ ఆమోదం
ప్రకాశం బ్యారేజీ , దివిసీమ వద్ద వీక్ బండ్స్ మరమ్మత్తులు
కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

2లో..

## ఎపిలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల
ఫిబ్రవరి 23 నుంచి ఫస్ట్ ఇయర్, 24నుంచి సెకండ్ ఇయర్ పరీక్షలు

ఉదయం

## కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్

చెన్నై: తమిళనాడు లోని కరూర్ లో సెప్టెంబర్ 27న జరిగిన తొక్కిసలాటలో 41మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటుకు మద్రాసు హైకోర్టు శుక్రవారం నాడు ఆదేశించింది. ప్రామాణిక కార్యాచరణ విధానాలు రూపొందించేంత వరకూ రాష్ట్ర, జాతీయ హైవేల వెంబడి రాజకీయ పార్టీల ర్యాలీలపై తాత్కాలిక నిషేధం విధించింది. విజయ్ ర్యాలీలో తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు కోరుతూ భారతీయ జనతా పార్టీ నేత ఉమా ఆనందన్ వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. టీవీకే నేతలు ముందస్తు బెయిలు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లపై ఆదేశాలను జస్టిస్ సెంథిల్ కుమార్ రిజర్వ్ చేశారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొజీజర్లు ఖరారు చేసేంతవరకూ రాష్ట్ర, జాతీయ హైవేలపై రాజకీయ పార్టీలు ఎలాంటి బహిరంగ సభలు, కార్యక్రమాలు నిర్వహించకుండా హైకోర్టు తాత్కాలిక నిషేధం విధించింది. కరూర్ తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు కోరుతూ బీజేపీ నేత వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. మధురై హైకోర్టు బెంచ్‌ను ఆశ్రయించాలని సూచించింది. తమిళనాడు నార్త్ జోన్ ఐజీ అస్రాగార్గ్ నేతృత్వంలో సిట్ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశాలిచ్చింది. నమక్కల్ ఎస్పీ కూడా ఇందులో ఉంటారు. ఈ ఘటనకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను తక్షణం సిట్‌కు అప్పగించాలని ఆదేశించింది హైకోర్టు. టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, జాయింట్ సెక్రటరీ సీటీఆర్ నిర్మల్ కుమార్ వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పైనా తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది. నేపాల్‌లో జరిగిన తరహాలో రివల్యూషన్‌ను తమ పార్టీ తీసుకురానున్నట్టు పేర్కొంటూ టీవీకే నేత ఆధవ్ అర్జున్ చేసిన ట్వీట్‌పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయనపై దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. తన ట్వీట్‌ను ఆధవ్ అర్జున్ ఆ తర్వాత తొలగించారు.

## పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తే గట్టి సమాధానం



న్యూఢిల్లీ:ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది దేశం పాకిస్థాన్ కు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం నాడు దిమ్మతిరిగే వార్నింగ్ ఇచ్చారు. భారత్‌లో ఉగ్రవాదాన్ని స్పానర్స్ చేసే చర్యలను పాక్ మానుకోకుంటే ఆ దేశం ప్రపంచ పటం నుంచి కనుమరుగవుతుందని హెచ్చరించారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్లో చూపించిన సంయమనాన్ని ప్రతిసారీ చూపించలేవని అన్నారు. ఈసారి నిర్ణయాత్మక, అత్యంత శక్తివంతమైన సమాధానం ఇస్తుందని చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్ 1.0లో చూపిన సంయమనాన్ని ఈసారి చూపించం. ప్రపంచ పటంలో ఉండాలనుకుంటోందో, లేదో తేల్చుకునేలా ఈసారి పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఉంటుంది. ప్రపంచ పటంలో పాక్ ఉండదలిస్తే మాత్రం ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేయడం ఆపితీరాలి' అని జనరల్ ద్వివేది అన్నారు. బికనీర్ మిలట్రీ స్టేషన్‌తో సహా పలు ఫార్వార్డ్ ఏరియాల్లో శుక్రవారం నాడు ఉపేంద్ర ద్వివేది పర్యటించారు. బలగాల సన్నద్ధతను అంచనా వేసేందుకు ఆయన ఈ పర్యటన చేపట్టారు. మిలట్రీ సీనియర్ అధికారులు, వెటరన్స్, సివిల్ డిగ్నటరీలతో ఆయన సమావేశం అయ్యారు. ఆధునికీకరణ, యుద్ధ సన్నాహకాలు, అడ్వాన్సింగ్ టెక్నలాజికల్ సామర్థ్యాలు, ఆపరేషనల్ ఎక్సలెన్స్‌కు ఆర్మీ కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## ఎపిలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**ఫిబ్రవరి 23 నుంచి ఫస్ట్ ఇయర్, 24నుంచి సెకండ్ ఇయర్ పరీక్షలు**

అమరావతి: ఏపీలో ఇంటర్ పరీక్షలకు షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని ఇంటర్ బోర్డు ఓ ప్రకటనలో వెల్లడించింది. ఫిబ్రవరి 23 నుంచి ప్రథమ సంవత్సరం, ఫిబ్రవరి 24 నుంచి ద్వితీయ ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతాయని పేర్కొంది. జనరల్ కోర్సులకు ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు; ఒకేషనల్ కోర్సులకు జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు రెండు సెషన్లలో ఉంటాయని తెలిపింది. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు (ఆదివారాల్లో సహా) రెండో సెషన్ ఉంటాయని తెలిపింది. అయితే, ఇది తాత్కాలిక షెడ్యూల్ మాత్రమేనని.. పండుగల్లో సెలవుల దృష్ట్యా అవసరమైతే ఈ షెడ్యూల్‌లో కొన్ని మార్పులు ఉండే అవకాశం ఉందని ఇంటర్ బోర్డు కార్యదర్శి డా.నారాయణ భరత్ గుప్తా తెలిపారు.

# అందరం కలసి ఉండాలన్నదే అలయ్ బలయ్



హైదరాబాద్: వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళుతున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడారు. తొలుత వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం, వర్ణం, వర్గం, జాతి పేరుతో ప్రజల్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన దేశంలో అలాంటి ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందక తప్పదని చెప్పారు. చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం ముదావహమని పేర్కొంటూ దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు వెంకయ్యనాయుడు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందర్నీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. సంప్రదాయాలకు అనుగుణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ప్రేమిస్తారని.. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని చెప్పారు.
ప్రముఖ సినీనటుడు నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని.. చాలా కొత్తగా ఉందని చెప్పారు. దత్తాత్రేయకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. మనమంతా కలసి ఉన్నామని చెప్పడంతో పాటు ఒకరికి ఒకరమన్న ధైర్యం కల్పించిందన్నారు. 2005 నుంచి ఇప్పటి వరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమం తమకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుందన్నారు. దత్తాత్రేయతో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని.. దీనికి ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని నాగార్జున చెప్పారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమన్నారు. శ్రీరాముడి కాలం నుంచి నేటి వరకు ఇది కొనసాగుతోందన్నారు.

# అమరావతి నిర్మాణంలో కీలక ముందడుగు



అమరావతి: రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. అమరావతి నిర్మాణం కోసం ల్యాండ్ పూలింగ్ ద్వారా సీఆర్డీఏకి ఇవ్వని భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, రాజధాని అమరావతికి ల్యాండ్ పూలింగ్ కోసం కొందరు రైతులు భూములు ఇవ్వలేదు. వారి నుంచి భూసేకరణ చట్టం 2013 ద్వారా భూములు తీసుకోవాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేబినేట్ వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. హంద్రీనీవా ప్రాజెక్టులో అమిద్యాల లిఫ్ట్ స్కీమ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపిందని పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ప్రకాశం బ్యారేజ్- దివిసీమ ప్రాంతాల్లో వరదనష్టం నివారణ పనులు చేసేందుకు గత సంవత్సరమే ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని.. ఇందుకోసం రూ.107 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తుచేశారు. ప్రకాశం బ్యారేజీ వద్ద, దివిసీమ వద్ద వీక్ అయిన బండ్స్‌ను రూ.4.49కోట్లతో పనులు చేయడానికి మంత్రిమండలి ఆమోదం తెలిపిందని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లాలో మైలవరం రిజర్వాయర్‌ని 1981- 1982లో నిర్మాణం చేశారని తెలిపారు. 2021లో వచ్చిన భారీ వరదలను పట్టించుకోకపోవడంతో రూ.3కోట్లతో రిపేర్లు చేయించడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పుకొచ్చారు. లక్షా 15 వేల ఎకరాలకు నీరు అందించడం, తిరుపతి, తిరుమలకు తాగునీరు అందించేందుకు 2017-2018లో టెండర్లని ఎన్‌సీసీకి ఇచ్చారని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టును గత జగన్ ప్రభుత్వం మూలన పడేసిందని విమర్శించారు. తిరుపతిలో ప్రతి సంవత్సరం ఎ÷-లోటింగ్ పాపులేషన్ పెరుగుతూనే ఉందని తెలిపారు. ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అవసరమైన పనులు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. అనంతపురం- ఉరవకొండ వజ్రకరూరు కొత్త లిఫ్ట్ స్కీమ్ కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. దీని ద్వారా 10వేల 500 ఎకరాలకు సాగు, తాగునీరు వస్తుందని వివరించారు. ఈ పనులకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందని చెప్పారు. ఏపీ టూరిజం పాలసీలో క్యారవాన్ టూరిజం, హోమ్‌స్టే ప్రోత్సాహకాలు చేర్చామని వెల్లడించారు. పెన్నా నదిపై మిడ్ పెన్నా రిజర్వాయర్‌ని 1962లో నిర్మించారని గుర్తుచేశారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో నిర్వాహణ చేయకపోవడంతో చాలా ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. ఏపీలో స్త్రీ శక్తి పథకాన్ని 10 కోట్ల మంది మహిళలు వినియోగించుకున్నారని వివరించారు. ప్రతి జిల్లాలో రూ.15వేల చొప్పున ఆటోడ్రైవర్లకు 'ఆటోడ్రైవర్ల సేవలో' పథకం అమలు చేస్తున్నామని ప్రకటించారు. ఈ పథకం ద్వారా 2,90,669 మందికి లబ్ది చేకూరనుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం 2024- 2029కి క్యారవాన్ పార్కులు, క్యారవాన్లకి కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. క్యారవాన్లు పెట్టేవారికి లైఫ్ ట్యాక్స్ , పార్కులు ఏర్పాటు చేసేవారికి స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇస్తున్నామని స్పష్టం చేశారు. బదిలీల్లో వందశాతం ఇన్సెంటివ్ ఉంటుందని వివరించారు. మొదటిగా వచ్చిన 25 క్యారవాన్లకు 100శాతం లైఫ్ ట్యాక్స్ మాఫీ ఉంటుందని... ఆ తర్వాత వచ్చే వాటికి ఇన్సెంటివ్‌లు ఉంటాయని తెలిపారు.
హోంస్టేలకు సంబంధించి టూరిజం పాలసీని మంత్రి మండలి ఆమోదించిందని తెలిపారు. 1 నుంచి 6 రూములు హోంస్టేల కిందకు వస్తాయని.. అంతకు మించితే హోటల్‌గా పరిగణిస్తామని చెప్పుకొచ్చారు. ఈ హోంస్టేలలో ఓనర్లు కూడా అందులో నివాసం ఉండాలనే నిబంధన తప్పనిసరి చేశామని మంత్రి కొలుసు తెలిపారు. సీఆర్డీఏలో అమరావతి అభివృద్ధిలో భాగంగా ఎస్‌పీవీలు ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. వీటికి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ వంటివి టైమ్ టూ టైమ్ అందిస్తాం. ఏపీ సీఆర్డీఏ యాక్ట్ 2014లో 37,916 ఎకరాలను సేకరించాలని ప్రతిపాదించాం. అయితే 34,385 ఎకరాలు మాత్రమే తీసుకున్నాం. 3,500 ఎకరాల భూమిని రైతులు పూలింకి ఇవ్వలేదు. 2101.5 ఎకరాలు దీనిలో 191.62 ఎకరాల అక్విజేషన్‌కి అవార్డు పాస్ చేశాం. 369.23 ఎకరాలు పూలింగ్‌కి ఇస్తాం. 1,197 ఎకరాలను వైసీపీ విత్ డ్రా చేసుకుంది. ఇంకా 343 ఎకరాలు ల్యాండ్ అక్విజేషన్ నుంచి విత్ డ్రా చేసుకోవాల్సి ఉంది. ఎక్కడైనా రోడ్డు నిర్మాణానికి భూమి అడ్డు ఉంటే అక్కడ ల్యాండ్ అక్విజేషన్‌కి నోటిఫై చేసి తీసుకోవచ్చని నిర్ణయించాం. ఎస్వీయూకు గుంటూరులో కేటాయించిన భూమిని ఏపీ హైకోర్టు ఆదేశాల మేరకు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నాం'
అని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. 'నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి రూ.1000 కోట్లు అదనపు రుణంగా తీసుకునేందుకు, దాన్ని సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌కి బదలాయించడానికి నిర్ణయం తీసుకున్నాం. ఏపీ రిఫరెన్స్ స్టేషన్ నెట్‌వర్క్‌ని నేషనల్ నెట్‌వర్క్ స్టేషన్‌తో అనుసంధానించడానికి ఎంఓయూ చేసుకున్నాం. ఏపీ ట్రాన్స్ కో డిపార్టుమెంట్ ఉత్తర్వుల్లోని కొన్ని నిబంధనలు సవరించడానికి ఇంధన శాఖ ప్రతిపాదనలకు ఆమోదించాం. జేఎస్‌డబ్ల్యూ న్యూ ఎనర్జీ జలదుర్గం వద్ద ఏర్పాటు చేసిన ఎ÷-లాంట్ ద్వారా వచ్చే విద్యుత్‌ని అక్కడ నిర్మించే స్టీల్ ఎ÷-లాంట్‌కి వాడుకోవడానికి చేసిన ప్రతిపాదనను ఆమోదించాం. ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా డెవలప్ చేయాలని నిర్ణయించాం. దీనికి ఒక సలహామండలి నిర్మాణానికి ఆమోదించాం. ఏపీ అసైన్‌ల్యాండ్ 1977ని సవరణకు నిర్ణయం తీసుకున్నాం. ఆంధ్రప్రదేశ్ అసైన్‌ల్యాండ్‌ని కౌలుకు ఇచ్చేలా అవకాశం కల్పిస్తూ చేసిన ప్రతిపాదనకి మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది' అని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.

## పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

న్యూఢిల్లీ: ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉందన్నారు. ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా మనకు ఉందన్నారు. శుక్రవారం దిల్లీలో కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్ 2025లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. 'భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి. ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బ తీస్తున్నాయి. ఇవి భారత్‌కు కూడా దెబ్బే. కానీ, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం మనకు ఉందని నిర్మల అన్నారు. మన ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోంది. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరిగి రాస్తున్నాయి. గతంలో బలమైన సంబంధాలు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయి. అయితే, మనం ఎదుర్కొంటున్నది తాత్కాలిక అంతరాయం మాత్రమే కాదు.. నిర్మాణాత్మక మార్పులు' అని ఆమె అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందన్నారు. ఇందుకు అనేక విధాలుగా కసరత్తు చేసిందన్నారు. భారత్ ఆర్థిక పురోగతి కారణంగానే గట్టిగా నిలబడగలుగుతోందన్నారు.

## దామోదర్ రెడ్డికి సిఎం రేవంత్ నివాళి

**కాంగ్రెస్ పెద్ద నాయకుడిని కోల్పోయిందని వెల్లడి**

హైదరాబాద్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. హైదారాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ దామోదర్‌రెడ్డి బుధవారం రాత్రి మృతిచెందారు. ప్రజల సందర్శనార్థం ఇవాళ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు.దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రైతు కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి తదితరులు ఉన్నారు. దామోదర్ రెడ్డి, తాను ఒకేసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టామని, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని కోదండరెడ్డి కొనియాడారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నాయని... కోలుకుని తిరిగి పార్టీలో ఉంటారని తాము భావించామన్నారు. ఆయన మృతి ఉమ్మడి నల్గొండ జిల్లాకే కాదు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఖమ్మం జిల్లా, లింగాల గ్రామంలో జన్మించిన దామోదర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో నల్గొండ జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గం నుంచి నాలుగు పర్యాయాలు ఎంఎల్‌ఎగా ఎన్నికయ్యారు. సూర్యాపేట నుంచి ఒక పర్యాయం ఎంఎల్‌ఎగా విజయం సాధించారు. 2023 చివరలో జరిగిన ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గంలో నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు. దామోదర్‌రెడ్డిని ఆయన అభిమానులు 'టైగర్' అని ముద్దుగా పిలుచు కుంటారు. ఆయన అంత్యక్రియలు తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో ఈ నెల 4వ తేదీన నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. దామోదర్ రెడ్డి పార్థివదేహాన్ని కడసారి సందర్శించేందుకు సూర్యాపేటలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేస్తున్నారు. దామోదర్ రెడ్డి మరణం పట్ల సిఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు.

## రష్యా వాణిజ్య మిత్రులపై ట్రంప్ పెత్తనం

మాస్కో:రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందున భారత్‌పై ట్రంప్ భారీ సుంకాలతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. దీనిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందిస్తూ ట్రంప్ విధానాలను తీవ్రంగా ఖండించారు. బయటి దేశాల ఒత్తిడికి భారత్ తలొగ్గకూడదని చెప్పారు. గురువారం దక్షిణ సోచిలోని మీడియాతో పుతిన్ మాట్లాడారు. మాస్కోతో ఇంధన వాణిజ్యాన్ని తగ్గించుకోవాలని ఇతర దేశాలపై ట్రంప్ చేస్తున్న ఒత్తిడిని పుతిన్ తప్పుబట్టారు. ఈ చర్య వల్ల వాషింగ్టన్‌కే ఎదురుదెబ్బ తగులు
తుందని హెచ్చరించారు. రష్యా వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలు విధిస్తే.. అది ప్రపంచంలోని ఇంధన ధరలపై ప్రభావం పడుతుందన్నారు. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఎక్కువగా పెంచేలా చేస్తుందని.. దాంతో అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తుందని హెచ్చరించారు. ఈసందర్భంగా డిసెంబరులో భారత్ లో పర్యటించనున్న విషయాన్ని పుతిన్ వెల్లడించారు. ప్రధాని మోదీతో తనకు మంచి స్నేహబంధం ఉందని చెప్పారు. ఇక, అమెరికా విధించిన శిక్షాత్మక సుంకాల నేపథ్యంలో భారత్ ఎదుర్కొంటున్న నష్టాలను రష్యా నుంచి ముడిచమురు దిగుమతులు సమతుల్యం చేస్తాయన్నారు. వాణిజ్య ఇబ్బందులను తొలగించేందుకు తాము చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. భారత్‌తో ఏఐ భాగస్వామ్యానికి మద్దతిస్తున్నట్లు తెలిపారు. ఆ దేశం నుంచి మరిన్ని వ్యవసాయ, ఔషధ ఉత్పత్తులు కొనుగోలు చేస్తామన్నారు. ఈసందర్భంగా అమెరికన్ మార్కెట్‌కు తాము పెద్ద మొత్తంలో యురేనియంను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాను ఓ పేపర్ టైగర్ అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై కూడా పుతిన్ స్పందించారు. 'యూరప్‌లో పెరుగుతున్న రక్షణాత్మక చర్యలను తాము నిశితంగా గమనిస్తున్నామన్నారు. రష్యా ఉక్రెయిన్‌తోనే కాకుండా మొత్తం నాటో కూటమితోనే యుద్ధం చేస్తోందన్నారు. అయినా తమను కొందరు కాగితపు పులిగా పేర్కొంటున్నారు. మరి నాటో ఏంటని ట్రంప్‌నకు కౌంటర్ ఇచ్చారు.

# రాహుల్ అజ్ఞానానికి పరాకాష్ట !

విదేశాలకు వెళ్లడం..అక్కడ భారత్ పాలకులపై దుమ్మెత్తి పోయడం,ప్రజాస్వామ్యం అపహాస్యం అవు తోందని గగ్గోలు పెట్టడం కాంగ్రెస్ ఎంపి, విపక్షనేత రాహుల్ గాంధీకి బాగా అలవాటయిన కార్యక్రమం. విదేశీ గడ్డపై నుంచి దేశంపై దుమ్మెత్తి పోయడం అలవాటు చేసుకున్న నేతగా బహుళ ప్రచారం పొందు తున్నారు. విదేశీయతను పుణికి పుచ్చుకున్న అపరమేధావిగా నిరూపించుకుంటున్నారు. బిజెపిని విమర్శించినప్పుడల్లా ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం అంటూ విమర్శలు చేస్తున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం గురించి తెలిసి ఉంటే రాహుల్ ఇలా మాట్లాడరు. ఇకపోతే తమ పాలనలోనే భారతదేశం బాగా పరిఢ విల్లిందని, ఇతరుల అంటే బిజెపి పాలనలో దేశం సర్వనాశనం అవుతోందని, ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిలు కలిసి దేశాన్ని నాశనం చేస్తున్నాయని ఆయన చేస్తున్న విమర్శలు అజ్ఞానానికి పరాకాష్టగా చూడాలి. నిజానికి ఈ దేశంలో రాహుల్‌కు ఉన్న అర్హత ఏమిటి. కేవలం రాజీవ్ గాంధీ తనయుడుగానే ఆయనకు స్థానం ఉంది. అంతకు మించిన రాజకీయ ప్రస్థానం ఆయనకు లేదు. వారసత్వ రాజకీయాల్లో పార్టీ అధ్యక్షుడిగా, ఎంపిగా వెలగబెడుతున్న రాహుల్ భారత్ ఔన్నత్యం, గొప్పతనం గురించి తెలియని అజ్ఞానిగా భావించాలి. అధికారం కల్ల అని తెలుసుకోవడంతో ఏదేదో మాట్లాడుతున్నారు. అడ్డగోలు విమర్శలు చేస్తున్నారు. బంగ్లాదశ్, నేపాల్ లాంటి ఆందోళనలు మనదేశంలోనూ రావాలని కోరుకుంటున్నారా అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. వసుదైక కుటుంబ, సర్వేజనా సుఖినో భవంతు అన్న ఆర్యోక్తి మన మట్టిలో పుట్టిన అత్యున్నత మానవాతా వాద విలువలకు అద్దంపట్టేవి.. కానీ ఇవేవీ తెలియకుంటా ఏదోఒక చిన్న దేశానికి వెళ్లడం అక్కడ భారత్‌లో పాలన సరిగా లేదని, ఇక్కడ ప్రజాస్వామ్యం భ్రష్టుపట్టి పోతోందని గొంతు చించుకుంటున్నారు. ఈ దేశంలో ప్రజలు ఎంతో ఉన్నతంగా ఆలోచించి కాంగ్రెస్‌ను ఆదరించారు. అది ఎన్ని దేశద్రోహ పనులు చేసినా వెనకేసు కొచ్చారు. ఎమర్జెన్సీతో భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అలాంటి పార్టీలో ఉంటూ ప్రజా స్వామ్యం గురించి, ఓట్ చోరీ గురించి గొంతు చించుకుంటున్నారు. అంతకు మించి ఆర్‌ఎస్‌ఎస్ గురించి అవాకులు చవాకులు పేలుతన్నారు. నిజానికి రాహుల్ భారతీయత కలిగిన నేత అయితే ఆర్‌ఎస్‌ఎస్ గరించి తెలుసుకుని ఉండేవారు. ఈదేశం కోసం, దేశ పటిష్టత కోసం, దేశం సర్వతో ముఖోన్నతి కోసం అహరహరం శ్రమిస్తున్న ఏకైక సంస్థ ఆర్‌ఎస్‌ఎస్. దాని గురించి తక్కువ మాట్లాడే వారు చరిత్ర హీనులు కాకతప్పదు. హిందూ సంస్కృతి నశిస్తే హిందూ సమాజమే ఉండదు. ప్రపంచానికి నాగరిక తను నేర్పిన దేశం కేవలం హిందూమతం, భారతదేశం మాత్రమే. ఎన్నోదాడులను, మత దురాచారా లను, మతమార్పిడులను తట్టుకుని కూడా భారత్ ఇవాళ ప్రపంచానికి వెలుగుదివిటీగా సాగుతోంది. ఆర్‌ఎస్‌ఎస్ శతవసంతాల వేళ విదేశీ గడ్డపై నుంచి ఆర్‌ఎస్‌ఎస్ గురించి చేసిన ప్రేలాపనలు ఎంతమాత్రం సహించ రానివి. ఎన్నో దాడులు, బలిదానాలు, మతమార్పిళ్ల నేపథ్యంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం ప్రతి హిందువు కర్తవ్యం అంటూ డాక్టర్ కేశవ బలిరాం హెడ్గేవార్ వంద సంవత్సరాల క్రితం స్థాపించిన 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' నేడు భారతదేశ చరిత్రను పునర్లిఖించే క్రమంలో ఉన్నది.1925 విజయదశమి రోజున నాగపూర్‌లో హెడ్గేవార్ స్థాపించిన ఈ సంస్థ దినదిన ప్రవర్ధమానమై దేశ ఐక్యతకు, ప్రపంచ శాంతికి పాటుపడుతోంది. 'నమస్తే సదా వత్సలే మాతృ భూమే' ఇది ఆ సంఘ్ ప్రాణగీతం.తల్లి భరతమాతను ఈ ప్రపంచానికే విశ్వగురువుగా నిలబెట్టాలన్నది ఆరెస్సెస్ ఏకైక లక్ష్యం. అందుకోసం ప్రతి భారతీయుడినీ, ముఖ్యంగా యువతను దేశ నిర్మాణంలో పాలు పంచుకునేలా చేయాలన్నదే తపనతో పనిచేస్తున్న ఏకైక సంస్థ అనడంలో ఎలాంటి అనుమానాలు లేవు. స్వాతంత్ర్య పోరాటంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పాలుపంచుకోలేదనేది చరిత్ర తెలియని దేశ వ్యతిరేకుల ఆరోపణ. స్వాతంత్ర్యం కోసమే దేశ భక్తులను సంఘ్ తయారు చేసింది. హెడ్గేవార్ 1921, 1931లో జైలు నిర్బంధానికి గురయ్యారు. వార్ధాలో హెడ్గేవార్‌ను కలుసుకున్న గాంధీజీ సంఘ్ క్రమశిక్షణను ప్రశంసించిన విషయం తెలుసుకుంటే మంచింది. దేశం పెను ప్రమాదాలు, విపత్తులు ఎదుర్కొన్నప్పుడు స్వయం సేవకులు తమ ప్రాణాలు కూడా లెక్క చేయకుండా ప్రజలకు సేవలందిస్తోంది. పాక్, చైనాలతో భారత్ యుద్ధం చేసిన సమయంలో భారత సైన్యానికి అండగా నిలబడ్డ సంస్థ కూడా ఆర్‌ఎస్‌ఎస్ అని రాహుల్ తెలుసుకుంటే మంచిది. దేశ విభజన, పంజాబ్, బెంగాల్ ప్రాంతాల్లోని హింస, దోపిడీ, అత్యాచారాలను నిలువరించడం, వలస వచ్చిన శరణార్థు లకు శిబిరాల ఏర్పాటు, కరువు సమయం లో నిత్యావసర వస్తువులను అందించడం వంటి చర్యల ద్వారా సంఘ్ చరిత్ర పుటల్లో నిలిచిపోయింది. 1977 నాటి దివిసీమ ఉప్పెనకు బలైన 20వేల మంది మృతదేహాల ను, పశువుల కళేబరాలనూ ఖననం చేసిన ఘనత సంఘ కరసేవకులదే. 1975 నాటి ఎమర్జెన్సీ సమయం లో జైలుకు వెళ్లిన వారిలో అనేకులు స్వయం సేవకులు ఉన్నారు. అవివేకంతో కూడిన అభ్యాసం కంటే జ్ఞానం మేలు. జ్ఞానం కంటే ధ్యానం ఉత్తమం. ధ్యానం కంటే కర్మఫల త్యాగం మంచిది. ఆ త్యాగం వల్ల మనశ్శాంతి కలుగుతుంది.' అని భగవద్గీత శ్లోకం భావం. ప్రపంచవ్యాప్తంగా వివిధ ఆశయాలతో కూడిన అనేక సంస్థలు ఉన్నాయి. అయితే వందేళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ త్యాగాలకు సాటిరాగల మరో సంస్థ లేదనే చెప్పాలి. ఎందుకంటే ఆయా సంస్థలకు స్వలాభాపేక్ష ఉంది. కానీ ఆర్‌ఎస్‌ఎస్‌కు మాత్రం దేశ హితమే స్వార్థంగా ఉంది.

# రాష్ట్రంలో మరో కొత్త పథకానికి కూటమి ప్రభుత్వ శ్రీకారం

**ఆటో డ్రైవర్ సేవలో... పథకాన్ని నేడు ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు**
**ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి15 వేలు**

**సభకు హాజరుకానున్న ఉపముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు**



అమరావతి**ఉదయం ప్రతినిధి**
, కూటమి ప్రభుత్వం సంక్షేమం దిశగా మరో అడుగు వేసింది. ఇప్పటికే పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం ఈ క్రమంలో డ్రైవర్ల సంక్షేమం కోసం'ఆటో డ్రైవర్ సేవలో...' పథకానికి శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలోని సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించింది. ఈ పథకం కింద అర్హులైన డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున ఇవ్వనున్నారు. ఈ పథకాన్ని శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో ఉదయం 11 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ హాజరుకానున్నారు.

**2.90 లక్షల మందికి రూ.436 కోట్ల లబ్ధి**

సొంత ఆటో, క్యాబ్ కలిగి వాటిపై ఆధారపడి జీవిస్తున్న వారి కోసం రూపొందించిన ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించారు. వీరి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.436 కోట్లను కేటాయించింది. ఈ నిధులను నేరుగా డ్రైవర్ల ఖాతాలో ప్రభుత్వం జమ చేయనుంది. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు కేవలం ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇచ్చింది. కానీ కూటమి ప్రభుత్వం గత పాలకులకంటే 50 శాతం అదనంగా రూ.15 వేలు ఇస్తోంది. అలాగే గత ప్రభుత్వం ఈ పథకానికి కేవలం 2,61,516 మందిని మాత్రమే అర్హులుగా గుర్తించి రూ.261.51 కోట్లే ఖర్చు పెట్టింది. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే కూటమి సర్కారులో లబ్ధిదారులు సుమారు 30 వేల మంది పెరిగారు.. అలాగే డ్రైవర్లకు రూ.175 కోట్లు అదనంగా లబ్ధి చేకూరుతోంది. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకంలో ఆటో డ్రైవర్లు 2,25,621 మంది, త్రీ వీలర్ ప్యాసింజర్ వాహనాల డ్రైవర్లు 38,576 మంది, మోటార్ క్యాబ్ డ్రైవర్లు 20,072 మంది, మ్యాక్సి క్యాబ్ డ్రైవర్లు 6,400 మంది ఉన్నారు. విశాఖపట్నం జిల్లాలో అత్యధికంగా 22,955 మంది డ్రైవర్లకు లబ్ధి కలగనుంది.

**హామీ ఇవ్వకున్నా డ్రైవర్లకు లబ్ధి**

వాస్తవంగా చూస్తే ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు అనే కార్యక్రమం పార్టీ మేనిఫెస్టోలో చెప్పలేదు. అయితే స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలు నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు సాయం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభిస్తోంది. ఏ ఒక్క లబ్ధిదారు నష్టపోకూడదని సిఎం స్పష్టం చేయడంతో గతానికంటే ఆర్థిక సాయం పెరగడంతో పాటు.. లబ్ధిదారుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం వచ్చాక వాహనదారులకు మేలు కలిగించేలా పనులు చేపట్టింది. గత ప్రభుత్వంలో ఉన్న రోడ్ల దుస్థితి కారణంగా ఆటో డ్రైవర్లు, వాహనదారులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. గుంతల రోడ్ల కారణంగా ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతినేవి. వీటి రిపేర్ల ఖర్చు తడిసిమోపెడు అయ్యేది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ సమస్య నుంచి గట్టెక్కించింది. రూ.1,000కోట్లు ఖర్చు చేసి రోడ్ల మరమ్మతులు చేపట్టి సాఫీగా ప్రయాణం సాగేలా చేసింది. అంతేకాకుండా పాతవాహనాలపై గత ప్రభుత్వం భారీగా వేసిన గ్రీన్ ట్యాక్స్‌ను కుదించింది. నాడు రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్ ను రూ.3 వేలకు తగ్గించి వాహనదారులకు పెద్దమొత్తంలో ఉపశమనం కలిగించింది. దీంతో ఆటోలు, క్యాబ్ లపై పెద్ద ఎత్తున భారం తొలగింది.

**ఫిర్యాదుల కోసం ప్రత్యేక వ్యవస్థ**

అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం అందేలా చేయాలని అధికారులకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయి. అర్హత ఉండి కూడా జాబితాలో పేరు లేకుంటే... వారి సమస్యను పరిష్కరించిన వెంటనే లబ్ధిదారుల జాబితాలో చేర్చేందుకు ఏర్పాట్లు చేశారు. దీని కోసం ప్రత్యేకంగా ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రభుత్వం ఓ వ్యవస్థను ఏర్పాటు చేసింది. వాట్సాప్ ద్వారా ఒక ప్రత్యేక గ్రీవెన్స్ హ్యాండ్లింగ్ సిస్టమ్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. లబ్ధిదారులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్‌లో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపితే భయపడేది లేదు

**సీనియర్ వైసీపీ నేత నాగార్జున రెడ్డి**
**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై. పోలీసులు అక్రమ కేసులను . పెడుతూ జైలుకు పంపుతూ భయభ్రాంతులను చేస్తూ వైసిపి కార్యకర్తలపై దౌర్జన్యాలు.చంపడం. మర్డర్ లు చేయడం. తిరిగి వారి పైన కేసులు పెట్టడం కొంతమంది పోలీసులు అధికార పార్టీకి పూర్తిగా కొమ్ముకాస్తున్నారు అని. వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు డిజిటల్ బుక్ ను రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరుగుతున్నది అని.అందులో భాగంగా పోరుమామిళ్ల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ను మాజీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వం సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారు .చిత్త రవి ప్రకాష్ రెడ్డి గారు సర్పంచ్. జడ్పిటిసి ముత్యాల ప్రసాద్. డాక్టర్ కళ్యాణ చక్రవర్తి. జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు రాజీవ్ భాష. చిత్త గిరి ప్రణీత్ రెడ్డి . మండల ఉపాధ్యక్షులు చెన్నూ రాజశేఖర్. చపా టీ నారాయణ రెడ్డి. చవ్వా వెంగళరెడ్డి. వీరభద్రుడు సర్పంచ్. కృష్ణారెడ్డి ఎంపీటీసీ. రమణారెడ్డి సర్పంచ్. చపాటీ సాయి. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో కొంతమంది పోలీస్ అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ అక్రమ కేసులను బనాయిస్తూ జైలుకు పంపడం. ఈ విషయమే హైకోర్టులో అనేక సందర్భాల్లో పోలీసు వారిని తప్పు పట్టడం జరుగుతున్నదని. కానీ అక్రమ కేసులు పెడుతూనే ఉన్నారని. రెండు రోజుల క్రితం కడపలో మాజీ మంత్రి అంజాద్ భాష. వారి సోదరునిపై. అక్రమంగా కేసు రిజిస్టర్ చేయడం ఈ విషయం ఎస్పీ గారికి చెప్పడం ఎస్పీ గారు . ఆ సర్కిల్ ఇన్స్పెక్టర్ ను .వి ఆర్ .కు. పంపడం జరిగింది. నిన్నటి రోజు. అమ్జాద్ భాష పి ఏ అరెస్టు చేసి జిల్లా కోర్టుకు హాజరుపరచగా జడ్జి గారు ఈ విషయంపై సీరియస్ కావడం జరిగింది. రాష్ట్రంలో కొద్దిమంది పోలీస్ అధికారులు మాత్రమే ఈ విధంగా చేస్తున్నారని. అలాగే అధికార పార్టీ లోని కొద్ది మంది నాయకులు మాత్రమే ఇలా అక్రమ కేసులు పెట్టిస్తున్నారని. ఇప్పటికే దాదాపు రెండు సంవత్సరాలు కావస్తుందని అధికారంలోకి వచ్చి . ఒక సంవత్సరం ముందుగానే జెమిని ఎన్నికలు రావడం జరుగుతుందని. మరో రెండేళ్లు అధికారంలో ఉంటారని. ఎలక్షన్లకు ముందు ఆరు నెలలు ఎలక్షన్ కోడ్ వస్తుందని కావున ఈ ఒకటిన్నర సంవత్సరంలో అధికారులు చట్టబద్ధంగా వ్యవహరించాలని. అలా చేయని పక్షంలో. పార్టీ అధ్యక్షులు జగనన్న చెప్పిన విధంగా ఎవరైతే అన్యాయంగా అక్రమంగా కేసులు పెట్టినవారిని . ఎక్కడ ఉన్నా వదిలేది లేదని. రిటైర్డ్ అయినా సప్త సముద్రాలు అవతల ఉన్న వారిని చట్ట ప్రకారం చర్య తీసుకుని కోర్టు ముందు హాజరు పరుస్తామని అన్నారని. కావున ఇప్పుడు డిజిటల్ బుక్కు లో ఎక్కడ వైసిపి వారికి అన్యాయం జరిగిన వారు. ఈ డిజిటల్ బుక్కును ఉపయోగించుకోవాలని అన్నారని కావున ఈరోజు పోరుమామిళ్ల మండలంలో ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో. సురేష్. రాజారెడ్డి. ఎంపీటీసీ మహబూబ్ బాషా. డాక్టర్ మాబు. వార్డు మెంబర్ హుస్సేన్ పీరా. జెకె. మస్తాన్. శేఖర్. ప్రసాద్. మరియు.వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పైన అవగాహన ట్రాక్టర్ ర్యాలీ కార్యక్రమం.

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



వ్యవసాయ యంత్రాలపై జిఎస్టి 13 నుండి 5% తగ్గింపు రైతులకు లాభదాయకం. వ్యవసాయ పరికరాలపై జిఎస్టి తగ్గింపులు రైతుకు చేయూత దేశ ప్రగతికి బాట అని పలువురు అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన ట్రాక్టర్ ర్యాలీ కార్యక్రమంలో జ్ఞానానంద రెడ్డి-జిఎస్టి సీటీఓ ప్రొద్దుటూరు గారు, వ్యవసాయ సహాయ సంచాలకులు- మైదుకూరు ఎం.కృష్ణమూర్తి గారు, హనుమంతు డి సి టి ఓ- చక్ర నాయక్, నోడల్ ఆఫీసర్ మైదుకూరు, కె.వి. శ్రీధర్ నాయుడు-ఎంపీడీవో మైదుకూరు, ఈ.బాలగంగాధర్ రెడ్డి-మండల వ్యవసాయ అధికారి మైదుకూరు, సి.రామకృష్ణ-ఉద్యాన శాఖ అధికారి మైదుకూరు, మైదుకూరు ఎంపీపీ కడప థామస్ గారు, సిండికేట్ బ్యాంక్ చైర్మన్ మారుతి గారు, మైదుకూరు మండలం ఎంపీటీసీలు మరియు సర్పంచులు, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.శుక్రవారం నాడు మైదుకూరు పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి శ్రీకృష్ణదేవరాయల సర్కిల్ వరకు వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు, వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో రైతులతో కలిసి సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ లు భాగంగా వ్యవసాయ పరికరాలు పైన జిఎస్టి తగ్గింపులు గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా వ్యవసాయ ట్రాక్టర్లు, ట్రాక్టర్ టైర్లు విడిభాగాలు,
డ్రిప్ ఇరిగేషన్ మరియు స్ప్రింక్లర్లు, వ్యవసాయ యంత్రాలు, వ్యవసాయ డ్రోన్లు ,ఆక్వాకల్చర్ పరికరాలు, పాల క్యాన్లు మరియు 12 రకాల బయో పెస్టిసైడ్స్ వివిధ రకాల వస్తువులు పైన గతంలో ఉన్న 13% జిఎస్టి నుంచి ప్రస్తుతం 5% జిఎస్టి కి తగ్గడం వల్ల రైతాంగానికి ఆర్థికంగా ఎంతగానో మేలు జరుగుతుందని అదేవిధంగా రైతాంగానికి టెక్నాలజీ అనుసంధానం చేయడానికి వివిధ రకాల వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతుల
ద్వారా తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడి సాధించడానికి తగ్గిన జీఎస్టీ ఎంతగానో ఉపయోగంగా ఉంటుందని మైదుకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు కృష్ణమూర్తి గారు తెలియజేశారు .అదేవిధంగా జీఎస్టీ సీటీఓ జ్ఞానానంద రెడ్డి మాట్లాడుతూ తగ్గిన జిఎస్టి వివరాలను రైతులకు తెలియజేసి రైతులు సద్వినియోగం చేసుకొని పంటల ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆయన తెలిపారు. అదే విధంగా స్థానిక మండల వ్యవసాయ అధికారి బాలగంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పైన మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన రైతు సేవ కేంద్రాల సిబ్బంది ద్వారా రైతులుకు అవగాహన కల్పిస్తున్నామని భవిష్యత్తులో వీటిని సద్వినియం చేసుకొని మెరుగైన ఫలితాలు సాధించాలని రైతాంగానికి సూచించారు.

# హెూం మంత్రి అనిత సమీక్షా సమావేశం

**డీజీపీ కార్యాలయంలో పోలీస్ విభాగం పరిస్థితులపై సమీక్ష**
**అమరావతి, ఉదయం న్యూస్, అక్టోబర్ 03 :**



డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నత పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఇటీవలి కాలంలో జరిగిన పోలీసు నియామకాలు, అప్పా గ్రేహౌండ్స్ ఏర్పాటు, పెండింగ్ బిల్లుల అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సమీక్ష అనంతరం, హెూం మంత్రి టెక్ టవర్‌ను సందర్శించారు. అక్కడ శక్తి టీమ్ కాల్ సెంటర్‌ను పరిశీలించి, వారి సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళల భద్రత కోసం శక్తి టీమ్ చేస్తున్న సేవలను మంత్రి అభినందించారు.

# కారంపూడిలో ఘనంగా బ్రతకమ్మ వేడుకలు

**కారంపూడి, ఉదయం న్యూస్, అక్టోబర్ 03 :**



కారంపూడి ఆదినారాయణ కాలనీలో బ్రతుకమ్మ వేడుకల కార్యక్రమం మేస్త్రి సామ్రాజ్యం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. గత తొమ్మిది రోజుల నుండి బతకమ్మ వేడుకలను కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు అయిన గురువారం బతుకమ్మను ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేయడం జరిగింది. ఆదినారాయణ కాలనీలో నవరాత్రులను మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రోజు సాయంత్రం భజన కార్యక్రమాలు నిర్వహించి, వేపాకు తోటి బ్రతుకమ్మ కు పూజలు చేసి ఘనంగా భక్తిశ్రద్ధలు చాటారు అని కారంపూడి సిపిఐ మండల కార్యదర్శి షేక్ సైదా అన్నారు.

# ఘనంగా నివాళులర్పించిన సర్పంచ్

**పాములపాడు ఉదయం ప్రతినిధి**





వేంపెంట గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించిన సర్పంచ్ వై.మాణిక్యమ్మ, సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడ్ మండలంలోని, వేంపెంట గ్రామంలో సర్పంచ్- వై.మాణిక్యమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా గాంధీ 156వ జయంతి వేడుకల సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడ్, తదితర నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా వేంపెంట గ్రామ సర్పంచ్- వై.మాణిక్యమ్మ, సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, టిడిపి బిసి సెల్ మండల అధ్యక్షుడు- కంభం.మోహన్ గౌడ్ లు మాట్లాడుతూ మహాత్మ గాంధీ మన భారతదేశ స్వాతంత్రం కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. అహింసను ఆయుధంగా చేసుకుని బ్రిటిష్ వారితో పోరాడి, దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చిన గొప్ప మహనీయుడు మహాత్మా గాంధీ అని,
అహింస మార్గంలో ఉద్యమించాలని చాటిచెప్పి, ప్రపంచానికి సత్య మార్గం చూపించారు. ఆయన ఆశయాలైన అహింసా, సత్యం మార్గంలోనే ప్రతి ఒక్కరూ నడవడాలని కోరారు.
మహాత్మా గాంధీ ఆదర్శాలను అనుసరిస్తూ, సమాజంలో అహింస, సమానత్వానికి ప్రాచుర్యం కల్పించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య, ఆదిరెడ్డి, గంటా.మధు సుధాకర్, బాలస్వామి, విక్రమ్ గౌడ్ , దరగయ్య, వార్డు నెంబర్ ఏసేపు, నాగరాజు,రమేష్ నాయక్, శీలం శేఖర్, ఏసేపు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

**రాయచోటి, అక్టోబర్ 03: (ఉదయం ప్రతినిధి)**



నిరంతరం శ్రమించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేద్దామని పాఠశాల విద్య కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కే.శ్యామ్యూల్ పిలుపునిచ్చారు.2025 డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుండి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా రాయచోటి పట్టణంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని పాఠశాల విద్య కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కే.శామ్యూల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయలను ఉద్దేశించి మాట్లడుతూ మీరు నిరంతరం శ్రమించి ఆయా తరగతులకు సంబంధించిన పాఠ్యాంశాలను అవగాహన చేసుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు.మీరు ఉద్యోగం పొందడానికి క్రమశిక్షణతో ఎంత కష్టపడి ఫలితం సాధించారో,అదే స్థాయిలో కష్టపడి పని చేసి మీ వృత్తిలో మీరు మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలన్నారు.భవిష్యత్తులో మీరు మంచి ఉపాధ్యాయులుగా పేరు తెచ్చుకుని మీరు కూడా తోటి ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చే స్థాయికి ఎదగాలన్నారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడంతో పాటు విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి విద్యార్థుల తల్లిదండ్రులతో భాగస్వాములై ఆయా పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలన్నారు.విద్య వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మిమ్మల్ని మీరు మార్చుకుంటూ ప్రతి విద్యా కార్యక్రమాన్ని విద్యార్థులకు చేరవేసేలా ప్రయత్నించాలన్నారు.శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కే.సుబ్రహ్మణ్యం,రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి భానుమూర్తి రాజు,అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే వ్యక్తి నారా లోకేష్

**రాయచోటి, అక్టోబర్ 03: (ఉదయం ప్రతినిధి)**



నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారిలో ఒకరిపై నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడే వ్యక్తి నారా లోకేష్ అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి లోని తన కార్యాలయంలో గాజుల ఖాదర్ బాషా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యాపరంగా కాకుండా ఐటి ఇతర రంగాలలో కూడా నారా లోకేష్ తన ముద్ర వేస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలలో పర్యటనలు చేస్తూ పరిశ్రమలను స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలను కలుస్తూ వారితో భారీ మధ్య తరహా పరిశ్రమలను జిల్లాలలో ఏర్పాటు చేస్తున్నారని వివరించారు ఈ పరిశ్రమలలో ఆయా జిల్లాలలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు ఇందుకు ఉదాహరణగా కడప జిల్లాలోని కొప్పర్తి గ్రామంలో ఇటీవలే పర్యటించి రెండు మధ్య తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి వందలాదిమంది నిరుద్యోగు యువకులకు ఉద్యోగాల అవకాశాలు కల్పించడం ఎందుకు నిదర్శనం అన్నారు. అలాగే కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు లో విశాఖ ఐటీ క్యారిడార్ లో విస్తృతంగా నిరుద్యోగులకు అవకాశాలు కల్పించేందుకు ముమ్మర చర్యలు నారా లోకేష్ చేపట్టారని చెప్పారు.త్వరలోనే అమరావతి విశాఖపట్నంలో అంతర్జాతీయ ఐటి కంపెనీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు .దీంతో రాష్ట్రంలో వేలాదిమందికి ఐటి ఉద్యోగాలు లభిస్తున్నాయని స్పష్టం చేశారు .ఐటి మరియు విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబుయువతకు ఆదర్శమని. ఆంధ్రప్రదేశ్లో చరిత్ర సృష్టించిన యువ నాయకుడిగా నారా లోకేష్ బాబు ప్రత్యేక గుర్తింపు లభించిందని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ ఐటీ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబుయువతకు ఆదర్శమని దృఢమైన సంకల్పం పట్టుదల నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే వ్యక్తిత్వం ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చేస్తున్న నిరుద్యోగులకు బాచటగా నిలిచి అండగా నేనున్నానని నిరూపించిన ఏకైక గొప్ప మనసున్న మంత్రినారా లోకేష్ బాబు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే డీఎస్సీ సమర్థవంతంగా నిర్వహించి ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. ప్రత్యర్థులు కోర్టుల ద్వారా ఎన్ని అడ్డంకులు సృష్టించిన విపచ్చ పార్టీలు ఎన్ని విమర్శలు చేసిన డీఎస్సీ విజయవంతంగా నిర్వహించి ఎందరో నిరుద్యోగుల జీవితాల్లో వారికి ఉద్యోగాలు ఇచ్చి వెలుగులు నింపారని చెప్పారు. ఆయన పాలన తీరులో స్పష్టత ఉందని సంక్షేమంపై కట్టుబాటు ఉందని ప్రజల పట్ల నిజమైన బాధ్యత ఉంది .అందుకే ఏపీలో చరిత్ర సృష్టించిన యువ నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు మరియు విద్య విలువలు తెలిసిన మంత్రి అని ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి ఒక్కరి నో ట వినిపిస్తున్న మాట ఇదే అని చెప్పారు. ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ నారా లోకేష్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారని చెప్పారుఅనంతరం గాజుల ఖాదర్ భాష మంత్రివర్యులు నారా లోకేష్ బాబు కు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. గాజులు ఖాదర్బాషా వెంట రాయచోటి నియోజకవర్గం లోని పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారికి నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి ఆదివారం, శుక్రవారం, మంగ్లవారం రోజున శ్రీ అమ్మవారి గుడి చుట్టూ శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారిని ఊరేగింపుగా రథోత్సవంను దేవాదాయ శాఖ కమిషనర్ రామ చంద్రమోహన్ ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్య చారి అన్నారు. ఆదివారం ఉభయ దాతలైనా బద్వేల్ టౌన్ వాస్తవ్యులు చిన్న ఓబయ్య వారి ధర్మపత్ని దేవి,మరియు భక్తుల మధ్య,రథోత్సవంను నిర్వహించాము,దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకే మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి అమ్మవారి రథోత్సమును నిర్వహిస్తూన్నమని ఈ అవకాశాన్ని భక్తులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమం లో ప్రసాద్ పూజారి, పూజారి మిథున్,సిబ్బంది నాగలింగా చారి, శ్రీనివాసులు,చిన్న సుబ్బారాయుడు,భక్తులు తది తరులు పాల్గొన్ని రథోత్సవంను జయపదం చేశారు.

# నగరంలో యదేచ్ఛగా భూకబ్జాలు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప నగరం రామాంజనేయ పురంలో 424/4%ఌ%, 425 సర్వే నెంబర్లలో గత 40 సంవత్సరాలుగా ఉన్న వంకను పూడ్చి వేసిన వ్యక్తుల మీద క్రిమినల్ కేసు నమోదు చేయాలని సిపిఎం కడప నగర కార్యదర్శి ఎ. రామమోహన్ డిమాండ్ చేశారు. ఈ కబ్జాలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల కిందట పర్యటన చేసి కడప తాసిల్దార్ దృష్టికి కూడా తీసుకుపోవడం జరిగిందని, అయినా ఇంతవరకు స్పందించకపోవడం చాలా దారుణమని ఆయన తెలిపారు. వంకను ఆక్రమించిన వారిపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోతే మేడా కన్వెన్షన్ హాల్ రోడ్డుపై రాస్తారోకోకు శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు శుక్రవారం నాడు కడప నగరంలోని రామాంజనేయ పురం పిఎఫ్ క్వార్టర్స్ వద్ద ఉన్న ఆక్రమణకు గురైన వంకను సిపిఎం ప్రతినిధి బృందం నాయకులు పరిశీలించారు. గత 40 ఏండ్లుగా వస్తున్న వంకను మూసివేసి నీటిని క్రిందికి ప్రవాహం లేకుండా చేశారని ఆరోపించారు. వంకకు అడ్డంగా కట్టిన గోడను పునాదిని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు.వంక ప్రభుత్వ స్థలం అని, ఆ స్థలం ప్రైవేట్ వ్యక్తులకు ఎలా కట్టబెట్టారని ఆయన ప్రశ్నించారు.వంకను కొంతమంది నాయకులు యదేచ్ఛగా బరితెగించి ఆక్రమిస్తూ ఉంటే రెవెన్యూ, కార్పొరేషన్, ఇరిగేషన్ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని ఆయన ధ్వజమెత్తారు. ఈ వంకను మూసి వేయడం వల్ల సెంట్రల్ జైలు, మహిళా పాలిటెక్నిక్, అర్సీఎం చర్చి, పోలీస్ క్వార్టర్లలో ఇండ్లలోకి నీరు చేరుతుందన్నారు. ప్రభుత్వ స్థలాలన్నీ ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే పనిలో అధికార యంత్రాంగం మునిగి తేలుతున్నారని ఆయన తెలిపారు. దీన్ని బట్టి చూస్తే వంక ఆక్రమణ, ప్రభుత్వ స్థలాల కబ్జాలో రెవెన్యూ అధికారులు భాగస్వాములుగా ఉన్నట్లు కనిపిస్తోందన్నారు.పాత వంక ద్వారా సక్రమంగా నీటి ప్రవాహం కిందికి వెళ్లేలా చూడాలని, కబ్జాలకు అడ్డుకట్ట వేయాలని రామమోహన్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.ఈ పర్యటన కార్యక్రమంలో సిపిఎం నాయకులు దస్తగిరిరెడ్డి, రామకృష్ణారెడ్డి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# బద్వేలు మార్కెట్ యార్డు డైరెక్టర్ గా పోలుబోయిన కుప్పయ్య యాదవ్.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు మార్కెట్ యార్డు డైరెక్టర్ గా పోలుబోయిన కుప్పయ్య యాదవ్ నియమితులైనారు.వారి సేవలను గుర్తించి అధికార తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ బద్వేలు ప్రాంత తెలుగుదేశం పార్టీ ఇంచార్జి రితేష్ రెడ్డి నామినేటెడ్ పదవిని ఇచ్చి గౌరవించారు.ఈ సందర్భంలో డైరెక్టర్ గా నియమితులైన పోలుబోయిన కుప్పయ్య యాదవ్ మాట్లాడుతూ నాకు అప్పగించిన పనులను సక్రమంగా నిర్వహిస్తానని,పార్టీకి విధేయంగా నడుచుకుంటానని చెప్పారు.ఈ పదవి నాకు మరింత బరువు బాధ్యతలను రెట్టింపు చేసిందని చెప్పారు.మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు, రితేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కుప్పయ్య యాదవ్ ను మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ గా నియమితులైనందుకు అట్లూరు మండలం ప్రజలు , బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలకు పరిహారం త్వరితగతిన మంజూరు చేయాలి

కర్నూలు, అక్టోబర్ 03:- ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలకు పరిహారం త్వరితగతిన మంజూరు చేయాలని, ప్రతి నెల ఖచ్చితంగా సివిల్ రైట్ డే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు...శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు కు సంబంధించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు... ఈ సందర్భంగా కలెక్టర్ 2013 నుండి 2025 వరకు పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అండర్ ఇన్వెస్టేషన్ కేసులను పోలీసు అధికారులతో సమీక్షించారు..చాలా రోజుల నుంచి పెండింగ్ లో ఉన్న కేసులను కూడా త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... ప్రతి నెల ఖచ్చితంగా సివిల్ రైట్ డే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు కూడా ముందస్తు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు... హత్య కేసులకు సంబంధించి బాధితులకు ఇంటిస్థలం, ఉద్యోగం త్వరితగతిన ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలకు పరిహారానికి సంబంధించి పెండింగ్ ప్రతిపాదనలు త్వరితగతిన పంపాలని కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డీవో లను ఆదేశించారు.. శ్మశాన వాటికలు అవసరమైన చోట ప్రతిపాదనలు నెల లోపు పంపాలని కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డీవో లను ఆదేశించారు... ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కింద నిధులు ఎంత ఖర్చు పెట్టారో వివరాలను ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు...కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేసే సమయంలో వాస్తవాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

# అనధికార భవన నిర్మాణాలు తొలగింపు.

నగరంలోని న్యూ బాలాజీ కాలనీ లో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అదనపు అంతస్తును నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు శుక్రవారం కూల్చివేశారు. న్యూ బాలాజీ కాలనీ లో అనుమతులు లేకుండా నిర్మాణాలు సాగుతున్నట్లు సమాచారం అందడంతో కమిషనర్ ఎన్. మౌర్య ఆదేశాల మేరకు భవనాన్ని పరిశీలించామని డిసిపీ ఖాన్ తెలిపారు. అనుమతులు లేని కారణంగా అదనపు అంతస్తును కూల్చివేశామని తెలిపారు. నగరంలో ఎవరైనా పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు సాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు మూర్తి, మధు, టిపిఓ వంశీ సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధులను గౌరవించి వారిని జాగ్రత్తగా చూసుకోవలసిన బాధ్యత నేటి తరంపై ఉంది

**పెదకూరపాడు,అక్టోబర్ 3**

వృద్ధులను గౌరవించి వారిని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందని, వృద్ధులను భారంగా భావించవద్దని పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మేడా రాధాకృష్ణ అన్నారు. భారత ప్రభుత్వము, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వశాఖ,మేర యువ భారత్,గుంటూరు మరియు జన చైతన్య సమితి అద్వర్యంలో గత మూడు రోజులుగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను పెదకూరపాడు మండలం పాటిబండ్లలోని కారుణ్య వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భముగా జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు మాట్లాడుతూ వృద్ధులను ప్రతి ఒక్కరు గౌరవించాలని,వృద్ధుల సంరక్షణ సామాజిక బాధ్యత అని అన్నారు.మండల టిడిపి నాయకులు పాటిబండ్ల రాజారత్నం మాట్లాడుతూ వృద్ధులను గౌరవించడం వారిని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు.జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ మాట్లాడుతూ జీవితంలో అనేక దశలు,

ఇబ్బందులు దాటి ముందడుగు వేసిన పెద్దలు చెప్పే మాటలను ఆచరించడం ద్వారా యువ తరం తమ లక్ష్యాలను సులువుగా చేరుకోగలుగుతారని అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు పెద్దలు వారి అనుభవాలను పంచుకోగా,వృద్దులు చేయగలిగిన సులువైన రోజు వారి వ్యాయమ ప్రక్రియలను రాధాకృష్ణ వృద్ధులు, యువతతో చేయించారు. వృద్దులు,యువత కలసి ఆటలు పాటలతో ఉత్సాహం గా ఈకార్యక్రమాలను నిర్వహించారు.

# పీ.సీ రాయలు ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ 157 వ జయంతి వేడుకలు

**తిరుపతి జిల్లా ప్రతినిధి ఉదయం న్యూస్ (అక్టోబర్ 3)**



తిరుపతి పట్టణంలోని గాంధీ రోడ్ లోని కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ కార్యాలయంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి. రాయలు అధ్యక్షతన మరియు వారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 157 వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ , ప్రముఖ న్యాయవాది మరియు బిజెపి నాయకులు అజయ్ కుమార్ హాజరయ్యారుకార్యక్రమంలో మొదటగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. తదనంతరం వెయ్యి మంది పేద ప్రజలకు గాంధీజీ గారి జయంతి సందర్భంగా అన్న ప్రసాద వితరణ చేయడం జరిగినది. అలాగే ఉదయము గాంధీ భవన్లో జరిగిన మరొక కార్యక్రమంలో కూడా కస్తూర్బా గాంధీ. కేంద్ర ట్రస్ట్ తరఫున డాక్టర్ పి సి రాయల్ గారు పాల్గొని అనంతరం పేద ప్రజలకు గాంధీభవన్లో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ సందర్భంగా గాంధీ రోడ్ లో జరిగిన మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి సి రాయల్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో వారి పాత్ర అద్భుతమని అమోఘమని వారి సేవలను కొనియాడారు, అలాగే వారి ఆశయాలను చేయాలని నడవడికలను మనందరం అనుసరిస్తూ ముందుకు వెళుతూ వారి మార్గంలో నడవాలని అలాగే ప్రతి ఒక్కరు కూడా వీలైనంతవరకు సమాజ సేవలో పాల్గొనాలని పిలుపునిస్తూ, గాంధీ గారు తన జీవితమే తన మెసేజ్ అని తెలియజేశారని ప్రజలందరూ కూడా ఆ విధంగా నడుచుకోవాలని డాక్టర్ పిసి రాయలు తెలియజేశారు. గత 20 సంవత్సరములుగా కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ఈ ఆధ్వర్యంలో విద్యా వైద్య రంగాల లోని పేదలకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎన్నో కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహించామని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా కొనసాగిస్తామని సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమం ముఖ్య అతిధి తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ. మహాత్మా గాంధీ స్వతంత్ర పోరాటంలో వారి పటిమ, కార్యదీక్ స్వతంత్ర పోరాటంలో అందరినీ కలుపుకొని పోరాట పటిమతో దేశానికి స్వతంత్ర్యాన్ని తెచ్చి పెట్టారని, అలాగే ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి రాయల్ చేస్తున్న నిరంతర సేవా కార్యక్రమాలను కొనియాడారు. ప్రముఖ అడ్వకేట్ అజయ్ కుమార్ ట్రస్టు సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు వరప్రసాద్, ఇతర నాయకులు, రుద్రరాజు శ్రీదేవి, బండి మధుసూదన రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, శివన్న, షాబుద్దీన్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి రాజావారితో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం.

**ఉదయం న్యూస్ వనపర్తి.**

వనపర్తి రాజావారు రాజా కృష్ణదేవరావు తో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన రాజావారికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వనపర్తి సంస్థానాధీషుల కాలం నుంచి నేటి వరకు ఉన్న పలు అభివృద్ధి అంశాలపై వారు చర్చించుకున్నారు.అనంతరం రాజావారు ఏర్పాటు చేసిన తేనేటి విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దేవరకద్ర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు.



**ఉదయం న్యూస్ వనపర్తి.**

దేవరకద్ర మండలం మదనపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గౌడ సంఘం అధ్యక్షులు ఎ. జనార్దన్ గౌడ్ , గౌడ సంఘం కార్యదర్శి బలరాం గౌడ్, గౌడ సంఘం ఉపాధ్యక్షులు పుల్లయ్య గౌడ్ , కోశాధికారి లచ్చ గౌడ్. గౌడ సంఘం నాయకులు తిరుపతి గౌడ్ .బాలా గౌడ్, మన్నెం గౌడ్, గణేష్ గౌడ్, నరేష్ గౌడ్ మరియు గౌడ సంఘం నాయకులు, గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు నేడు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే జియంఆర్ .అనంతరం వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జిఎంఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు.

# జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

**కర్నూలు, అక్టోబర్ 03:**

ఈ నెల 16 వ తేదీన ప్రధానమంత్రి జిల్లాలో పర్యటించనున్నట్లు ప్రాథమికంగా సమాచారం అందిన నేపథ్యంలో ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం అయ్యేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రధానమంత్రి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి ఇంకా అధికారికంగా షెడ్యూల్ విడుదల కాలేదన్నారు..అయితే ప్రాథమికంగా సమాచారం అందిందని, పర్యటన కు సంబంధించి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ప్రధానమంత్రి తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి జిల్లాకు రానున్నారని తెలిపారు. నగరంలో ప్రధానమంత్రి 4 వేల మందితో సమావేశం ఉంటుందని, రైతు బజార్ సర్కిల్ నుంచి నంద్యాల చెక్ పోస్ట్ వరకు రోడ్ షో నిర్వహిస్తున్నందున అందుకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. నగరంలో సుందరీకరణ, పారిశుధ్యం, రోడ్ల మరమ్మతులు, అవసరం ఉన్న వీధి లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ ను ఆదేశించారు. వీవీఐపీ ప్రయాణించే రూట్ లో బ్యారికేడింగ్, హెలిపాడ్ ల నిర్మాణంపై ఆర్ అండ్ బి ఎస్ ఈ తో చర్చించారు. మీటింగ్ ప్రాంతంలో లెవెలింగ్, ఎగ్జిట్, ఎంట్రీ తదితర ఏర్పాట్లు చేయాలని, మెడికల్ క్యాంప్, హై స్పీడ్ ఇంటర్నెట్ తదితర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కాన్వాయ్, ఫుడ్ అరేంజ్మెంట్స్, వీఐపీ లకు వసతి, కంట్రోల్ రూమ్ తదితర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్,ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పథకానికి ఉమ్మడి ప్రభుత్వం శ్రీకారం

**ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు**

**సీఎం చంద్రబాబు చేతుల మీదుగా నేడు ప్రారంభం.**

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం సంక్షేమం దిశగా మరో అడుగు వేసిందని, ఇప్పటికే పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం డ్రైవర్ల సంక్షేమం కోసం 'ఆటో డ్రైవర్ సేవలో...' పథకానికి శ్రీకారం చుట్టనున్నట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. శుక్రవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఓ ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలోని సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించిందని, ఈ పథకం కింద అర్హులైన డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున ఉమ్మడి ప్రభుత్వం ఇవ్వనుందని. ఈ పథకాన్ని శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.విపత్రిక ప్రకటన 0-3-10-2025కొత్త పథకానికి ఉమ్మడి ప్రభుత్వం శ్రీకారం ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా నేడు ప్రారంభం. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం సంక్షేమం దిశగా మరో అడుగు వేసిందని, ఇప్పటికే పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం డ్రైవర్ల సంక్షేమం కోసం 'ఆటో డ్రైవర్ సేవలో...' పథకానికి శ్రీకారం చుట్టనున్నట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. శుక్రవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఓ ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలోని సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించిందని, ఈ పథకం కింద అర్హులైన డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున ఉమ్మడి ప్రభుత్వం ఇవ్వనుందని. ఈ పథకాన్ని శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నారా చంద్రబాబు న ా య ు డ ు ప్రారంభించనున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో శనివారం ఉదయం 11 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ హాజరుకానున్నారన్నారు. 2.90 లక్షల మందికి రూ.436 కోట్ల లబ్దిచేకూరుతుందని,సొంత ఆటో, క్యాబ్ కలిగి వాటిపై ఆధారపడి జీవిస్తున్న వారి కోసం రూపొందించిన ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది లబ్ధిదారులను అర్హులుగా ప్రభుత్వం గుర్తించిందన్నారు. వీరి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.436 కోట్లను కేటాయించిందనీ, ఈ నిధులను నేరుగా డ్రైవర్ల ఖాతాలో ప్రభుత్వం జమ చేయనుందని, గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు కేవలం ఏడాదిక

రూ.10 వేలు మాత్రమే ఇచ్చింది. కానీ కూటమి ప్రభుత్వం గత పాలకులకంటే 50 శాతం అదనంగా రూ.15 వేలు ఇస్తోందని. అలాగే గత ప్రభుత్వం ఈ పథకానికి కేవలం 2,61,516 మందిని మాత్రమే అర్హులుగా గుర్తించి రూ.261.51 కోట్లే ఖర్చు పెట్టిందని, గత ప్రభుత్వంతో పోల్చుకుంటే కూటమి ప్రభుత్వంలో లబ్ధిదారులు సుమారు 30 వేల మంది పెరిగారనీ, అలాగే డ్రైవర్లకు రూ.175 కోట్లు అదనంగా లబ్ధి చేకూరుతోందనీ, ఉమ్మడి ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకంలో ఆటో డ్రైవర్లు 2,25,621 మంది, త్రీ వీలర్ ప్యాసింజర్ వాహనాల డ్రైవర్లు 38,576 మంది, మోటార్ క్యాబ్ డ్రైవర్లు 20,072 మంది, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు 6,400 మంది ఉన్నారనీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

# నంద్యాల మెడికల్ కాలేజీలో మెడికల్ పీజీ కాలేజ్ ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వము మరియు వైసిపి నాయకత్వం ప్రధానమంత్రిని కోరాలి

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



ప్రధానంగా జగన్మోహన్ రెడ్డి 16వ తేదీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నూలు జిల్లా పర్యటన వచ్చిన సందర్భంగా ఉంది అల్లుడు మెడికల్ కాలేజీలో పీజీ కాలేజీ ఏర్పాటు చేయాలనికోరాలని సాధించాలని డిమాండ్ చేసిన సిపిఎం మాజీ నాయకులు ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి తెలిపారు

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాష్ట్రంలోని కుటుంబంలో ఉన్న ఎంపీలు లోక్సభ రాజ్యసభ సభ్యులు మరియు వైసీపీలో ఉన్న ఎంపీలందరూ కేంద్రం బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించారు ఉపరాష్ట్రపతి అయినారు కావున మీరు కనీసం నంద్యాల మెడికల్ కాలేజీలో పీజీ మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేసి అనుభవమున్న ప్రొఫెసర్లను నియమించి ప్రభుత్వ ఆసుపత్రికి అటాచ్ చేసి పడకల సంఖ్య పెంచడం వల్ల నంద్యాల జిల్లా అభివృద్ధికి అందరు కృషి చేసిన వారు అవుతారని అటువంటి కృషి కోసం నేడు జరుగుతున్న క్యాబినెట్ సమావేశంలో కూటమి నాయకత్వం ఆలోచన చేయాలని ప్రధానంగా ఈ జిల్లా నుండి ఉన్న ఇద్దరు మంత్రులు అజెండాలో చేర్పించి ప్రధానమంత్రి వచ్చిన సందర్భంగా ప్రత్యేకంగా నిధులు కేటాయింపు చేసుకోవాలని అప్పుడే అందరు అభివృద్ధి కృషి చేసిన వారు అవుతారని సిపిఎం మాజీ జిల్లా నాయకులు ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి తెలియజేశారు గత ప్రభుత్వంలో కేంద్రం మన రాష్ట్రానికి ప్రకటించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం జరుగుతుంది ప్రభుత్వం ఎన్ని చెప్పినా ప్రభుత్వము ప్రైవేట్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్నారు అందుకు ఆమోదం ముద్ర వేసుకున్నారు ఇది పూర్తిగా అన్యాయమని వైసిపి నాయకత్వం ఇతర పార్టీల వాళ్ళు నరేంద్ర మోడీ ని కోరాలని తెలియజేస్తున్నాను ప్రభుత్వము నంద్యాల మెడికల్ కాలేజీలో ఎటువంటి అభివృద్ధి లేదని తెలియజేశారు మరి మీ ప్రభుత్వంలో పీజీ కాలేజీ ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు కల్పించి అనుభవం ఉన్న ప్రొఫెసర్లను సిబ్బందిని నియమించి ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి అవసరమైతే కేంద్రంతో నిధులు తీసుకొని అభివృద్ధి చేస్తే కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది లేకుంటే ఎదుటివారి తప్పులను వెతికి పెట్టడం తప్ప అభివృద్ధి లేదని చెప్పక తప్పదు అక్కడ చదువుకున్న మెడికల్ కాలేజ్ విద్యార్థులు అక్కడనే పీజీ చదవడం అంటే వారికే కాదు జిల్లా ప్రజలందరికీ ఉపయోగపడుతుంది ఎందుకంటే ప్రత్యేకంగా గుండె సంబంధించిన డాక్టర్లు న్యూరో సర్జన్ డాక్టర్లు చెవి ముక్కు గొంతు పిల్లలు డాక్టర్లు చదువుతూ ఉండటం వల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో అటువంటి పేషంట్లకు అందరికీ చూసే అవకాశం ఉంటుంది ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది చదువుతున్న డాక్టర్లతోపాటు వారి ప్రొఫెసర్లు కూడా ఉండటం వలన జిల్లా ప్రజలందరికీ ఉపయోగ చేసిన వారు అవుతారు అటువంటి ఉపయోగాన్ని మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు అందరూ కృషి చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# గరుడ వాహనం పై మద్దిలేటి స్వామి ఊరేగింపు

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



బేతంచర్ల మండల పరిధిలోని ఆర్.ఎస్ రంగాపురం గ్రామ శివారులలో వెలసిన ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన మద్దిలేటి నరసింహస్వామి నీ దసరా నవరాత్రుల చివరి రోజు రంగాపురం గ్రామంలోని పురవీధుల గుండా గరుడ వాహనంపై మద్దిలేటి స్వామి అమ్మవార్లను ఊరేగింపు నిర్వహించారు. మంగళ వాయిద్యాల నడుమ వివిధ సంస్కృతిక కార్యక్రమాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. ఈ కారక్రమంలో ఆలయ ఉప కమిషనర్ రామాంజనేయులు, సూపర్డెంట్ రామ మోహన్, ఆలయ వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నంద్యాల జిల్లా , హ్యూమన్ అండ్ నాచురల్ రిసోర్సెస్ డెవలప్మెంట్ సొసైటీ ( %HANDS%) స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో బేతంచర్ల పట్టణంలోని భారత్ బేకరీ వద్ద డిజిటల్ వ్యాన్ ఛాయాచిత్రం ద్వారా ఇంటెన్సిఫైడ్ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ (%IEC%) క్యాంపెయిన్ , %HIV /AIDS% నివారణ అవగాహన కార్యక్రమ ముఖ్య అతిథి గా ప్రభుత్వ వైద్యులు వెంకటేశ్వర్లు స్వప్న ప్రియ,ఐ సి టి సి కౌన్సిలర్ బూరుగన్న, %ICTC LT% సురేష్, హనుమంత రెడ్డి హాండ్స్ సంస్థ సభ్యులు విజయలక్ష్మి శాంతి కాసిం సుకన్య, రాధా, పాల్గొన్నారు. ఈ వ్యాన్ ద్వారా ప్రజలకు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఈ వ్యాన్ ద్వారా ప్రజలకుఎలా వస్తుంది..?, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017,%ART% మందులు, %ూూాూాజూ ఖజూజూ% ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 , మాదకద్రవ్యాల వాడకం గూర్చి తెలుపుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్స్ సంస్థ సిబ్బంది

# విద్యాలయం వనపర్తి జిల్లాకు మంజూరు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు. తెలిపిన వనపర్తి జిల్లా బిజెపి నాయకుడు ఉండే కోటి అంజి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి జిల్లా కేంద్రానికి పేదింటి విద్యార్థిని విద్యార్థులు ఫీజులు కట్టలేక ఆర్థిక భారాలు మోయలేక ఇబ్బంది పడుతున్న తల్లిదండ్రులకు సెంట్రల్ సిలబస్ ఉన్నత చదువులు చదివి గొప్ప గొప్ప ఉద్యోగాలు పొందడానికి కేంద్రీయ విశ్వవిద్యాలయం వనపర్తి పట్టణానికి కేంద్రీయ విశ్వవిద్యాలయం మంజూరు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి కృషి చేసిన పోతుగంటి రాములు మాజీ ఎంపీ , ఎంపీ డీకే అరుణమ్మ , బిజెపి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్, మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు డి నారాయణ , కేంద్రీయ విశ్వవిద్యాలయం దాదాపు 120 కోట్ల రూపాయలతో నిర్మించబోతున్న కేంద్రీయ విశ్వవిద్యాలయం వనపర్తి జిల్లా కేంద్రానికి రావడానికి కృషి చేసిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఉందే కోటి అంజి తెలియజేయడం జరిగింది.

# ప్రియతమ నాయకులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్న బి.ఆర్.ఎస్ నాయకులు.

**ఉదయం న్యూస్ వనపర్తి.**





సందడిగా మారిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహం.

దసరా పండుగ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుసుకొని జమ్మి ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి నాయకుణ్ణి,కార్యకర్తను ఆప్యాయతతో పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు .ఈ విజయ దశమి అందరికి విజయాలు కలిగించాలని ఆకాంక్షించారు మాజీ కౌన్సిలర్ నందిమల్ల.శారద అశోక్ తన కుటుంబ సభ్యులతో కలిసిగౌరవ నిరంజన్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు.

ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ గంధం.పరంజ్యోతి,సూర్యవంశం.గిరి,జోహెబ్ హుస్సేన్,చిట్యాల.రాము, మాజీ సర్పంచ్ గౌడ నాయక్, గాలిగల్ల.క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# బిపలు దుకాణం సముదాయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం వనపర్తి పట్టణంలో పలు దుకాణ సముదాయాలను ప్రారంభించారు. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలోని ప్రధాన రహదారిపై పెద్దమందడి మండలం మనిగిళ్ళ గ్రామానికి చెందిన గణేష్ అనే యువకుడు వాటర్ ప్రూఫ్ సొల్యూషన్స్ దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్నారు.యువకుడు ఏర్పాటు చేసుకున్న ఈ దుకాణాన్ని గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.అనంతరం కొత్తకోట రోడ్డు %=ూ% ఆఫీస్ పక్కన ఆత్మకూరు మండలానికి చెందిన మహేష్ ఏర్పాటు చేసుకున్న చాయి దుకాణం ఎమ్మెల్యే ప్రారంభించారు.వనపర్తి పట్టణం న్యూ టౌన్ కాలనీకి చెందిన జ్యోతి కొత్త బస్టాండు వెనకాల ఏర్పాటు చేసుకున్న జ్యోతి బ్యూటీ పార్లర్ను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఉన్నత చదువులు చదివిన నేటి యువత ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుంటూనే ఇలాంటి స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని తద్వారా భవిష్యత్తు బాగుంటుందని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు మలేషియా కంపెనీల ఆసక్తి

## సచివాలయంలో మంత్రి నారాయణతో భేటీ అయిన మలేషియా ప్రతినిధులు

## సమావేశంలో పాల్గొన్న మలేషియాలోని సెలాంగార్ స్టేట్ ఎక్స్ కో మంత్రి పప్పారాయుడు, క్లాంగ్ ఎంపీ గనబతిరావ్,మలేషియా - ఆంధ్రా బిజినెస్ చాంబర్ ప్రతినిధులు

## రెండున్నరేళ్లలో అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యం

## రాబోయే 5 ఏళ్లలో 6వేల నుంచి 10 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేలా పలు ప్రాజెక్ట్ లను మంత్రి నారాయణకు వివరించిన మలేషియా ప్రతినిధులు







**అమరావతి :ఉదయం న్యూస్**

–అమరావతిలో రాబోయే ఐదేళ్లలో 6వేల నుంచి 10 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు మలేషియా కంపెనీలు ఆసక్తి కనబరిచాయి.ఈ నెల ఒకటో తేదీ నుంచి మలేషియా బృందం అక్కడి మంత్రి,ఎంపీతో కలిసి అమరావతిలో పర్యటిస్తుంది..పర్యటనలో భాగంగా మలేషియా ప్రతినిధులతో కలిసి మంత్రి నారాయణ అమరావతి నిర్మాణ పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు...ఆ తర్వాత సచివాలయంలో వారితో భేటీ అయ్యారు...ఈ భేటీలో మలేషియాలోని సెలాంగార్ స్టేట్ ఎక్స్ కో మంత్రి పప్పారాయుడు,క్లాంగ్ ఎంపీ గనబతిరావ్,మలేషియా - ఆంధ్రా బిజినెస్ చాంబర్ ప్రతినిధులు,పలు ప్రయివేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు..అమరావతి అభివృద్ధికి భారత్ తో కలిసి పనిచేస్తామని మలేషియా మంత్రి పప్పారాయుడు తెలిపారు...ముఖ్యంగా మలేషియాలో తెలుగు మూలాలు ఉన్న పారిశ్రామిక వేత్తలకు చెందిన పలు కంపెనీల ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ ప్రాజెక్ట్ ల గురించి మంత్రి నారాయణకు వివరించారు...ప్రధానంగా ఐదు కీలక సెక్టార్ లలో పెట్టుబడులు పెట్టేందుకు ఆయా కంపెనీలు ముందు కొచ్చాయి..ఎడ్యుకేషన్,టూరిజం – హాస్పిటాలిటీ,ట్రేడ్ అండ్ కామర్స్,రియల్ ఎస్టేట్(టెక్నాలజీ ట్రాన్స్ ఫర్,అభివృద్ధి,మౌళిక వసతులు కల్పన),తెలుగు సంస్కృతి,సంప్రదాయాలకు చెందిన వివిధ ప్రాజెక్ట్ ల్లో పెట్టుబడులకు ఆసక్తి కనబరిచారు.అమరావతిలో మెడికల్ యూనివర్శిటీ ఏర్పాటుకు మలేషియాలోని సైబర్ జయ యూనివర్శిటీ ముందుకొచ్చింది...అలాగే ఫైవ్ స్టార్ హోటల్స్ ఏర్పాటుకు బెర్జయ గ్రూప్ ముందుకొచ్చింది. ప్రపంచంలో టాప్ 5 రాజధానుల్లో ఒకటిగా అమరావతి...మంత్రి నారాయణఅమరావతిలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి నారాయణ మలేషియా ప్రతినిధులకు వివరించారు..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా అమరావతి నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు...ఇప్పటికే 51 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు పూర్తయి,పనులు కూడా ప్రారంభమయ్యాయని,నిర్దేశిత గడువులతో నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నామన్నారు..కేపిటల్ సిటీలో 360 కిమీ మేర ట్రంక్ రోడ్లు ఏడాదిన్నరోగా,1500 కిమీ మేర లే అవుట్ రోడ్లు రెండేళ్లలోగా, అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు చెందిన 4000 ఇళ్లను వచ్చే మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నామన్నారు మంత్రి.అలాగే పాలనా భవనాలైన సచివాలయం టవర్లు,అసెంబ్లీతో పాటు హైకోర్టు భవనాలను రెండున్నరేళ్లలో పూర్తి చేసేలా టార్గెట్ పెట్టుకుని ముందుకెళ్తున్నామన్నారు.గత మూడు నెలలుగా వర్షాల వల్ల పనులకు కొంతమేర ఆటంకం కలిగిందని.. ..రాబోయే రోజుల్లో పనులు వేగవంతం అవుతాయని మంత్రి నారాయణ మలేషియా బృందానికి వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్,సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు,సీఆర్డీఏ అదనపు కమిషనర్ భార్గవ తేజ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు నాలుగు లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా

## దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ వెంటనే పునరుద్ధరించాలి పంటనష్టం అంచనా వేయండి

## ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాలు, వరదలపై సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి,:ఉదయం న్యూస్**

ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ ను వెంటనే పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాలు, వరద ప్రవాహాలపై ఉన్నతాధికారులు, ఆయా జిల్లాల కలెక్టర్లతో సీఎం సమీక్ష నిర్వహించారు. సమీక్షకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్సు ద్వారా హాజరయ్యారు. ప్రస్తుతం ఆయా జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గొట్టా బ్యారేజి, తోటపల్లి బ్యారేజీ పరిధిలో భారీ ఎత్తున వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. గొట్టా బ్యారేజికి 1.89 లక్షల క్యూసెక్కులు, తోటపల్లికి 44 వేల క్యూసెక్కుల వరద వస్తోందని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ముఖ్యమంత్రికి వివరించారు. ఒడిశాలోని వేర్వేరు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా వంశధార నదికి 1.05 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. భారీ వర్షాలు, ప్రమాదాల కారణంగా మురీడు జిల్లాల్లో నలుగురు మృతి చెందినట్టు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. విశాఖ నగరం కంచరపాలెంలో ఒకరు, శ్రీకాకుళం జిల్లా మందసలో ఇద్దరు, పార్వతీపురం మన్యం జిల్లాలోని కురుపాంలో ఒకరు మృతి చెందినట్టు అధికారులు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రస్తుతానికి వర్షం లేదని... అయినా ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో ఆయా నదుల్లో వరద ఉందని అధికారులు సీఎంకు వివరించారు. వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులు, విద్యుత్తును వెంటనే పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ సరఫరా పునరుద్దరణలో ఎక్కడా జాప్యం లేకుండా చూడాలని సీఎం సూచించారు. వరద కారణంగా నీట మునిగిన పంటను కూడా లెక్కించి పంట నష్టం అంచనాలను తయారు చేయాలన్నారు. అదే సమయంలో వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునేందుకు గానూ రిజర్వాయర్లను నీటితో నింపాలని సూచించారు. ప్రజల ఇబ్బందులను మానవీయ కోణంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం తెలిపారు.

# వై.యస్.ఆర్.సి.పార్టీ నాయకులకు,కార్యకర్తలకు జరిగిన అన్యాయాన్ని డిజిటల్ బుక్ నందు నమోదు చేయండి

**బద్వేలు ఎమ్మెల్యే శ్రీమతి డా.దాసరి సుధ**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



అట్లూరు మండలం కేంద్రం నందు జగనన్న డిజిటల్ బుక్ %ు=% కోడ్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బద్వేలు ఎమ్మెల్యే డా.దాసరి సుధ నిజమేంటో నేను చెప్పనా ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పరిపాలనా వదిలేసి రెడ్ బుక్ తో పరిపాలన చేస్తా ఉన్నారులి ముఖ్యంగా మా పార్టీ నాయకులు ,కార్యకర్తలు,సానుభూతిపరుల ఆస్తులు ధ్వంసం చేయడం తో పాటు,అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించడం వంటి దుర్మార్గాలు కూటమి ప్రభుత్వం చేస్తా ఉందిలి ఈ కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను మరియు కార్యకర్తల ఇబ్బంది గమనించిన మన నాయకుడు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి కార్యకర్తలను ఆదుకోవడానికి,భరోసా ఇవ్వడానికి జగనన్న డిజిటల్ బుక్ ను అందుబాటు లోకి తేవడం జరిగింది కావున కార్యకర్తలు మిమ్మల్ని ఏ కూటమి ప్రభుత్వం నాయకులు గానీ,అధికారులు ఎవరూ ఇబ్బంది పెట్టిన అదే విధంగా మీకు ఎక్కడ అన్యాయం జరిగినా ఫోటో తీసి ఆ అన్యాయాన్ని వివరిస్తూ డిజిటల్ బుక్ నందు నమోదు చేయాలని ఎమ్మెల్యే గారు సూచించారు ఈ డిజిటల్ బుక్ నందు నమోదు చేసిన ప్రతి అంశాన్ని మనం అధికారం లోకి రాగానే ఎవరైతే మన కార్యకర్తలు,నాయకులు ఇబ్బంది పడ్డారో వారి అందరినీ ఆదుకుంటాం అని,మిమ్మల్ని ఇబ్బంది పెట్టిన ఏ అధికారిని కూడా వదిలి పెట్టేది లేదు అని వాళ్ళ అందర్ని చట్ట పరంగా శిక్ష పడేలా చూస్తాం అని తెలిపారులి ఈ కార్యక్రమం లో బూత్ కన్వీనర్ల నియోజక వర్గం అధ్యక్షుడు రమణా రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీ ప్రభాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు బాల ముని రెడ్డి,మల్లికార్జున రెడ్డి,పెద్ద పోలి రెడ్డి,మాధవ రెడ్డి,జిల్లా కార్యదర్శి బ్రహ్మ నంద రెడ్డి,భాస్కర్ రెడ్డి,నరసా రెడ్డి ఇతర ముఖ్యమైన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# గిరిజన ప్రాంతంలో గిరిజనేతరుల అక్రమ కట్టడాలు తక్షణమే కూల్చి వేయాలి

**అక్రమ కట్టడాలు తొలగించే వరకు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉద్యమం ఆగదు**

**గ్రీవెన్స్ లో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఫిర్యాదు.**

ఉదయం న్యూస్ అల్లూరి




జిల్లా పాడేరు:శుక్రవారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్(274/16) ఆధ్వర్యంలో పాడేరు కలెక్టర్ ప్రజా గ్రీవెన్స్ నందు మరియు ఐటిడిఏ కార్యాలయం నందు 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి, నాన్ ట్రైబల్ అక్రమ కట్టడాలను తక్షణమే తొలగించాలని కోరుతూ వినతి పత్రం అందించారు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరరావు తెలిపారు. 1/70 చట్టం, ల్యాండ్ ఎంక్రోచ్ మెంట్ చట్టం 1905, గౌరవ సుప్రీంకోర్టు జీవో 188 ( పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ) మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పిల్ 47/2025 ఉత్తర్వులు పక్కగా పాటించాలని ఆయన ఈ సందర్భంగా అధికారులు కోరారు. కానీ ఆ ఉత్తర్వులు ఐటీడీఏ, రెవెన్యూ, పంచాయతీ, ఆర్ అండ్ బి అధికారులు సక్రమంగా అమలు చేయటం లేదని అయన ఆవేదన వ్యక్తపరిచారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోగల అన్ని ప్రాంతాలలో పంచాయితీ రెవెన్యూ అధికారులు అక్రమ కట్టడాలకు నోటీసులు జారీ చేసిన అధికారులు వాటిని తొలగిచ్చుటలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా మండిపడ్డారు. ఏజెన్సీలోని ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వలన ఆదివాసి చట్టాలు నాన్ ట్రైబల్స్ కి చుట్టాలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పరిష్కారం జరగటం లేదని చట్టాలు అమలు కావడం లేదని ఆయన అన్నారు. సమస్యలు పరిష్కరించలేని, ఆదివాసి చట్టాలు అమలు చేయలేని ప్రజా గ్రీవెన్స్ ఎందుకని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏజెన్సీ అధికారులకు ఏజెన్సీలోని రెవెన్యూ పంచాయతీ ఆర్ అండ్ బి అధికారులు ముడుపులకు అలవాటు పడి ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతున్నారని, భూ అక్రమ నిషేధిత చట్టాలను అమలు చేయట్లేదని, న్యాయస్థానాలు ఉత్తర్వులు సైతం ధిక్కరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఏజెన్సీ చట్టాలు సరిగా అమలు చేయకపోవడం వలన మైదాన ప్రాంతాల నుండి నాన్ ట్రైబల్స్ విపరీతంగా వలసలు వచ్చి ఏజెన్సీ ప్రాంతాలన్నిటిని వ్యాపార సముదాయాలుగా మార్చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. పాడేరు, రంపచోడవరం, చింతూరు ఐటిడిఏ పరిధిలోని అధికారులు నిర్లక్ష్యం వీడి ఆదివాసి చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఏజెన్సీ చట్టాలు అమలుపై చర్యలకు కలెక్టర్ గారు ఆదేశించాలని ఆయన కోరారు. చట్టాలను అమలు చేయకుండా అక్రమ కట్టడాలను కూల్చకుండా నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి రెవెన్యూ పంచాయతీ ఆర్ అండ్ బి అధికారులపై క్రిమినల్ కేసులు వెయ్యాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు సోమేల చంద్రబాబు. సోమేల బాలరాజు. కిల్లో రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి రాజావారితో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం.

ఉదయం న్యూస్ వనపర్తి.



వనపర్తి రాజావారు రాజా కృష్ణదేవరావు తో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన రాజావారికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వనపర్తి సంస్థానాధిషుల కాలం నుంచి నేటి వరకు ఉన్న పలు అభివృద్ధి అంశాలపై వారు చర్చించుకున్నారు.అనంతరం రాజావారు ఏర్పాటు చేసిన తేనేటి విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆటో సేవలో కార్యక్రమానికి - అందరికి ఆహ్వానం

నంద్యాల ప్రతినిధి ఉదయము న్యూస్

శనివారం ఉదయం 09:30 గం.లకు ( 04/10/2025 ) వ తేదీన మున్సిపల్ టౌన్ హాల్ నందు ఆటో వారికి ఆటో సేవలో వేడుకలు రవాణా శాఖ నంద్యాల వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.లి ఈ కార్యక్రమమునకు, ముఖ్య అతిథులుగాగౌరవ న్యాయ శాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు మాన్య ఎల్ ఎం డిఫరూక్ ,గౌరవ ఎంపీ బైరెడ్డి శబరి
గౌరవ శాసన మండలి సభ్యులు ఇసాక్ భాష గౌరవ మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి షేక్ మాబున్నిసాని,గౌరవ మునిసిపల్ వైస్ చైర్మెన్స్ వారిని,గౌరవ మునిసిపల్ వార్డు కౌన్సిలర్స్ వారిని, గౌరవ కో ఆప్షన్ మెంబెర్స్ వారిని.గౌరవ జిల్లా అధికారుల వారిని,ఈ కార్యక్రమం నందు తప్పక పాల్గొనవలసిందిగా, విజ్ఞప్తి చేయుచున్నమ

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించిన - పీ. ఆర్. టీ. యూ., జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష

ఆత్మకూరు ఉదయ న్యూస్ ప్రతినిధి



నంద్యాల జిల్లాలోని, ఆత్మకూరులో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించిన పిఆర్టియు నాయకులు ఆత్మకూరు పట్టణంలోని, గాంధీ పార్క్ వద్ద పి ఆర్ టి యు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి-సయ్యద్.చాంద్ బాష ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా గాంధీ 156వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన విగ్రహానికి అందరూ నాయకులతో కలిసి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి- సయ్యద్.చాంద్ బాష మాట్లాడుతూ మహాత్మ గాంధీ దేశం కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. అహింసను ఆయుధంగా చేసుకుని బ్రిటిష్ వారితో పోరాడి, దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చిన గొప్ప మహనీయుడు మహాత్మా గాంధీ అని,అహింస మార్గంలో ఉద్యమించాలని చాటిచెప్పి, ప్రపంచానికి సత్య మార్గం చూపించారు. ఆయన ఆశయాలైన అహింసా, సత్యం మార్గంలోనే ప్రతి ఒక్కరూ నడవడాలని కోరారు.మహాత్మా గాంధీ ఆదర్శాలను అనుసరిస్తూ, సమాజంలో అహింస, సమానత్వానికి ప్రాచుర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు సయ్యద్.ఇబ్రహీం, ఎస్.వి.రామిరెడ్డి, పి.నూర్ మొహమ్మద్, హుస్సేన్ సాహెబ్, రషీద్, జిల్లా నాయకులు చంద్రశేఖర్ ఆత్మకూరు, కొత్తపల్లి, పాములపాడు, వెలుగోడు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మొయినుద్దీన్, హరినాథ్ బాబు, శ్రీనివాసులు, రఫీక్, నరేష్, ఖాజా మొహిద్దిన్, మీర్ ఇబ్రాహీం, అలామ్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య శాఖ నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో జి.ఎస్.టి పై అవగాహన


నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్



సూపర్ జీఎస్టి - సూపర్ సేవింగ్స్ పై మత్స్య శాఖ ఆధ్వర్యంలో మత్స్య రంగంలో ఉన్నవారికి శుక్రవారం అయ్యలూరు ఆక్వా క్లస్టర్, కమ్యూనిటీ హాలు ఆవరణలో అవగాహన కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి. హీరా నాయక్, జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.
జిల్లా మత్స్య శాఖ అధికారి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టిని నాలుగు స్లాబ్ ల నుండి రెండు స్లాబులకు తగ్గించడం జరిగిందన్నారు. దీనితో సామాన్య ప్రజలకి ఊరట లభించిందని, వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం అందిందన్నారు.
వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్న పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం "రైతుకి చేయూత దేశ ప్రగతికి బాట" గా నిలుస్తుందని చెప్పారు.
జీఎస్టీ తగ్గుదలతో మత్స్య రంగానికి గొప్ప ఊరట లభించిందని అన్నారు.
12, 18 శాతం ఉన్న జీఎస్టీ 5 శాతంకు తగ్గిందని, తద్వారా పెట్టుబడి వ్యయం తగ్గుతుందని పేర్కొన్నారు. పెట్టుబడి వ్యయం తగ్గుదలతో ప్రపంచ విపణిలో తమ ఉత్పత్తులు పోటీ పడే అవకాశాలు పెరుగుతాయని, విలువ ఆధారిత ఉత్పత్తులు చేపట్టవచ్చని అన్నారు. ఆక్వా రంగంలో సుస్థిరత సాధించుటకు మంచి అవకాశం ఉందని తెలిపారు. శుద్ధి చేసిన, ప్రిజర్వ్ చేసిన ఉత్పత్తులకు కూడా జీఎస్టి తగ్గుదల వర్తిస్తుందన్నారు. రైతు ఆదాయం పెరుగుటకు దోహదం చేస్తుందని అన్నారు. సముద్ర ఉత్పత్తులకు మరింత ఊతం ఇస్తుందని బ్లూ ఎకనామిక్ గ్రోత్ చెప్పారు. లి చేప నూనెలు 12 నుండి 5 శాతంకులి ఆక్వాకల్చర్ కు అవసరమైన వస్తువులపై 12, 18 శాతం నుండి 5 శాతంకుచేపల వేట పరికరాలపలి 12 నుండి 5 శాతంకులి చెరువులలో ఉపయోగించే రసాయనాలులి 12, 18 శాతం నుండి 5 శాతంకు కంపోస్టింగ్ యంత్రాలలి 12 నుండి 5 శాతంకులిఆహార శుద్ధిలో జాబ్ వర్క్ సేవలను 12 నుండి 5 శాతంకు తగ్గిందని చెప్పారు.
దేశ మత్స్య, ఆక్వాకల్చర్ రంగ ఆహారం, పోషక భద్రత, రైతు ఆదాయాలు, గ్రామీణ జీవనోపాధి, ఎగుమతులకు గణనీయంగా దోహదపడుతుందని హీరా నాయక్ వివరించారు. ఈ సంస్కరణల వలన చేపల రైతులు, ఆక్వాకల్చరిస్టులు, చిన్న తరహా మత్స్యకారులు అందరికీ ఆర్థికముగా లాభం చేకూరుతుందని తెలియజేశారు.దేశ మత్స్య, ఆక్వాకల్చర్ రంగ ఆహారం, పోషక భద్రత, రైతు ఆదాయాలు, గ్రామీణ జీవనోపాధి, ఎగుమతులకు గణనీయంగా దోహదపడుతుందని ఈ సంస్కరణల వలన చేపల రైతులు, ఆక్వాకల్చరిస్టులు, చిన్న తరహా మత్స్యకారులకు లబ్ధి చేకూరుతుందని హీరా నాయక్ గారు వివరించారు మరియు ఈ కార్యక్రమంలో వాణిజ్య పనుల శాఖ తరపున
అసిస్టెంట్ కమిషనర్ వాణిజ్య పన్నుల శాఖ, శ్రీ. లక్ష్మి నాయక్ మరియు శ్రీమతి. చందన హర్ష , డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ వాణిజ్య పన్నుల శాఖ, సునీత రెడ్డి మరియు ఎ.సి.టి.ఓ శ్రీ.డి అబ్దుల్ రషీద్ మరియు మత్స్య అభివృద్ధి అధికారులు శ్రీ డా. డి. పామన్న, బి.విజయరాజు , మరియు విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్స్ మరియు అయ్యలూరు గ్రామ పెద్ద టీడీపీ నాయకులు , ఐ. త్రీలింగేశ్వర రెడ్డి మరియు పంచాయతీ సెక్రటరీ అయ్యలూరు ఆక్వా ఫార్మర్ . దస్తగిరి మరియు వివిధ సహకార సంఘాల అధ్యక్షులు పెద్ద ఎత్తున పాల్గొని సదస్సును జయప్రదం చేయడం జరిగినది

## విజయదశమి పండుగ సందర్భం





ఉదయ న్యూస్ ప్రతినిధి

ఈరోజు అనగా 2-10-2024 గురువారము రోజున నంద్యాల జిల్లా నందికొట్కూర్ నియోజవర్గం కొత్తపల్లె మండలం కొత్తపల్లె గ్రామంలో శ్రీ పార్వతి సమేత శ్రీ తాండవ మల్లేశ్వరస్వామి దేవస్థానం నందు ఉదయం 5 గంటల సమయానికి బిందె సేవా కార్యక్రమం మంగళవాయిద్యాల నడుమ బస్టాండ్ దగ్గరలో ఉన్న సోమేశ్వర స్వామి టెంపుల్ బావిలోనుంచి బిందె సేవా కార్యక్రమము ఆలయం వద్దకు చేరుకున్న దృశ్యం ముందుగా విగ్నేశ్వర స్వామికి బిందె అభిషేకం స్వామి అమ్మవార్లకు బిందె అభిషేకము కుంకుమార్చన స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు పూజా కార్యక్రమము శ్రీ పార్వతి దేవి అమ్మవారికి ఒడిబియ్యం కార్యక్రమం తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం సాయంకాలం 04.30 గంటల సమయానికి శ్రీ పార్వతీ దేవి సమేత శ్రీ తాండవ మల్లేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో కూర్చోబెట్టి గ్రామ నలుమూలలో మంగళ వాయిద్యాలతో భజంతులతో స్వామివారి పల్లకి సేవ జమ్మి చెట్టు పూజా పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దల గ్రామ పురోహితులు ఆధ్వర్యంలో జమ్మి చెట్టు పూజా కార్యక్రమం విశిష్టత గురించి వివరించారు. పూజలు చేసి అనంతరం గ్రామంలోని అందరూ పిల్లలు పెద్దలు అందరు కలిసి జమ్మి చెట్టు చుట్టూ తిరిగి ప్రతిక్షణం చేశారు. అనంతరం ప్రతి ఒక్కరు స్వామివారికి కాయ కర్పూరం సమర్పించారు. మళ్లీ తిరిగి స్వామివారు పల్లకి సేవ గ్రామ నలుమూలల మంగళ వాయిద్యాల నడుమ పల్లకి సేవ కార్యక్రమము శ్రీ పార్వతీ సమేత శ్రీ తాండవ మల్లేశ్వర స్వామి భక్త బృందం గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొని స్వామివారి కార్యక్రమము తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కార్యక్రమములో గ్రామ యూత్ సభ్యులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి

**సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి**


**పిజిఆర్ఎస్ కు 67 అర్జీలు**

**జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ వెల్లడి.**

ఉదయం న్యూస్ అల్లూరి



జిల్లా పాడేరు, అక్టోబర్ 03: సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 67 వినతులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డా. ఎం జె అభిషేక్ గౌడ్, అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహిత్, డిఆర్ఓ కె. పద్మలత సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు .అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవఎశీంఖఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.స్వీకరించిన ఫిర్యాదులు కొన్నిహుకుంపేట మండలం మత్స్యపురం పంచాయతి మత్స్యపురం గ్రామానికి చెందిన పి. చందన్న పాత్రుడు వైస్ సర్పంచ్ సి సి రోడ్డు మంజూరు కోరుతూ అర్జి పెట్టుకున్నారు. ముంచింగిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయతి కొండపడ గ్రామస్తులు కే. బాల రాజు, పి.రామచంద్రరావు, పి. సోన్ను శిధిలావస్థలో ఉన్న అంగన్వాడీ భవనాన్ని తొలగించి నూతన భవన నిర్మించాలని కోరుతూ అర్జి పెట్టారు.కొయ్యూరు మండలం ఆడాకుల పంచాయతి డి.కొత్తూరు, రామ్ నగర్ ,మల్లవరం గ్రామస్తుడు కే. స్వాతి కుమార్ త్రీ ఫేజ్ ట్రాన్స్ ఫార్మర్ మంజూరు కోరుతూ ధరఖాస్తు చేసారు.
దుంబ్రిగుడ మండలం గసబ పంచాయతి చిమిలి గుడ గ్రామం నుండి వయ్య సిరసగుడ గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణం కొరకు ఎన్. సునీత గ్రామసర్పంచ్ దరఖాస్తు చేసారు. ముంచింగిపుట్టు మండలం పెదగుడ పంచాయతి పెదగుద గ్రామస్తుడు వారి అబ్బాయి తమిక్యమనిత్ సికిల్ సెల్ అనేమియా ట్రీట్మెంట్ అయ్యిందని ప్రభుత్వం వారు మంజూరు చేసిన పది వేల రూపాయలు ఖాతాలో జమ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసారు . ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పి.బి. పరిమళ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, డిఆర్డిఎ పిడి వి మురళీ, రహదారులు భవనాల శాఖ ఈఈ బాల సుందర బాబు, గ్రామ వార్డ్ సచివాలయ నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, డిపివో కె.పి. చంద్ర శేఖర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విశ్వేశ్వర నాయుడు, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఎ .జయప్రకాష్ పలువురు తాహాసిల్దార్లు తదితరులు ఉన్నారు.




# పంచాయతీ ప్రతిష్ఠాత్మకం

**స్థానిక పోరులోకి పార్టీలు షెడ్యూల్ విడుదలతో వ్యూహాలకు పదును 70-80 శాతం సీట్లు గెలవాలన్నపట్టుదలతో కాంగ్రెస్.. ప్రభుత్వ వైఫల్యాలే బీఆర్ఎస్ ప్రచారాస్త్రాలు**

### ప్రభుత్వ వైఫల్యాలపైనే బీఆర్ఎస్ ఫోకస్

గ్రామస్థాయిలో నెలకొన్న సమస్యలను లేవనెత్తి, కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో విఫలమైందని ప్రజలకు చూపించాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ భావిస్తోంది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పల్లెల సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటే, కాంగ్రెస్ వాటన్నింటినీ నిర్లక్ష్యం చేసిందని ప్రచారం చేయాలని నిర్ణయించింది. ఈ వ్యూహంతోమంచి ఫలితాలు సాధిస్తామనే విశ్వాసాన్ని ముఖ్యనేతలు వ్యక్తంచేస్తున్నారు. ఏ జిల్లాకు ఆ జిల్లాలోనే ఎన్నికల కసరత్తు చేపట్టేలా టెలి కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తున్నారు. జిల్లాలు, మండలాలు, గ్రామపంచాయతీలవారీగా ఇతర పార్టీల నుంచి వచ్చిన అసంతృప్తులను తమ పార్టీలో చేర్చుకోవటంపై ప్రత్యేక దృష్టి పెట్టారు.

హైదరాబాద్: స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల కావటంతో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల వ్యూహ ప్రతివ్యూహాల్లో మునిగిపోయాయి. మెజారిటీ స్థానాల్లో గెలిచి సత్తా చాటాలనే లక్ష్యంతో కసరత్తు ముమ్మరం చేశాయి. జిల్లా, మండల పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆధిపత్యం సాధించేందుకు అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌తోపాటు సర్వ శక్తులూ కూడదీసుకుంటున్నాయి. ఇతర పార్టీలు సైతం ఎన్నికలపై దృష్టి నిలిపాయి. 70-80 శాతం సీట్లు గెలిచేలా..స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎట్టిపరిస్థితుల్లో కనీసం 70 నుంచి 80 శాతం స్థానాలు సాధించి మిగతా పార్టీలపై ఆధిపత్యం సాధించాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రభుత్వ పాలన తీరుపై ప్రజల్లో సానుకూల స్పందన ఉందని, కచ్చితంగా మంచి ఫలితాలు సాధిస్తామని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రుల పర్యవేక్షణలో పార్టీ ఎమ్మెల్యేలకు గెలుపు బాధ్యతలను అప్పగించనున్నారు. ఈ ఎన్నికల కోసం జిల్లాకు ఒక పరిశీలకుడిని నియమించనున్నారు. ఎన్నికల పర్యవేక్షణ, ప్రచార బాధ్యతలను సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు తీసుకోనున్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు, పార్టీ బలపరిచేవారిని గెలిపించే పూర్తి బాధ్యతను పార్టీ ఎమ్మెల్యేలపైనే మోపేందుకు అధిష్టానం సిద్ధమైంది. ఈ ఎన్నికల కోసం క్షేత్రస్థాయిలో జిల్లా కమిటీలను వేసి అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. గత రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలైన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు భరోసా, ప్రజలకు సన్నబియ్యం పంపిణీ, సాదా బైనామాలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన తదితరాలను ప్రచారాస్త్రాలుగా చేసుకోనుంది.

గత బీఆర్ఎస్ పాలన తీరును ఈ ఎన్నికల్లో ఎండగడతామని పార్టీ ముఖ్యనేతలు చెబుతున్నారు. ప్రాంతాన్ని బట్టి స్థానిక అంశాలపై కూడా ప్రధానంగా దృష్టిపెడతామని అంటున్నారు. కేంద్ర పథకాలపైనే ఆశలు స్థానిక ఎన్నికల్లో బీజేపీ ప్రధానంగా కేంద్ర పథకాలపైనే ఆశలు పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదిగేందుకు ఈ ఎన్నికలు మంచి అవకాశంగా భావిస్తోంది.

అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని నిర్ణయించింది. మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వివిధ కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానించింది. గత 11 ఏళ్లలో మోదీ ప్రభుత్వం రాష్ట్రానికి రూ.12 లక్షల కోట్లు ఇచ్చిందని విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్ణయించింది.కేంద్ర పథకాల వల్ల తెలంగాణకు వివిధ రూపాల్లో లభించిన ప్రయోజనాలు, వివిధ శాఖలు, రంగాలకు సంబంధించి అందిన సహాయం గురించి ప్రజలకు వివరించాలని నిర్ణయించింది.

# జూబ్లీహిల్స్ అభ్యర్థిపై నివేదిక ఇవ్వండి

## ముగ్గురు మంత్రులు, పీసీసీ అధ్యక్షుడితో సమావేశం

**ఎక్కడైనా స్థానిక నేతల మధ్య విభేదాలుంటే వెంటనే సీనియర్ నేతలను అక్కడకి పంపి ఇరువర్గాలను సమన్వయపరిచి ఎన్నికల్లో కలిసి పనిచేసేలా చూడాలని పీసీసీ అధ్యక్షుడికి సీఎం సూచించారు.**



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచే సత్తా ఉన్నవారిపై అధ్యయనం చేసి ముగ్గురు అభ్యర్థుల పేర్లను సూచిస్తూ నివేదిక ఇవ్వాలని ముగ్గురు మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారని తెలుస్తోంది. బుధవారం ఇద్దరు మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, మహేశ్‌కుమార్‌గౌడ్ సీఎం నివాసానికి వెళ్లి కలిశారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కూడా వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం మాట్లాడారని పార్టీ వర్గాలు తెలిపాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలుస్తోంది. సామాజిక సమీకరణాలు, క్షేత్రస్థాయిలో బలాబలాలు, ఇతర అంశాలన్నింటినీ పరిశీలించి ఈ ఎన్నికల్లో అభ్యర్థులను గుర్తించి పీసీసీకి నివేదికలు పంపాలని సీఎం స్పష్టం చేశారు.ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీ హామీల అమలుకు తీసుకున్న చర్యలను ఇంటింటా ప్రచారం చేయాలని సూచించినట్లు సమాచారం. ఇన్‌ఛార్జి మంత్రులు, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు వారి వారి జిల్లాల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో అత్యధికశాతం నెగ్గేలా ఇప్పటి నుంచే కలసికట్టుగా కష్టపడి పనిచేయాలని రేవంత్‌రెడ్డి చెప్పారని నేతలు వివరించారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు నగర ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పినట్లు సమాచారం.

# ఒకప్పుడు కూలీ, ఇప్పుడు లాటరీ కింగ్..

లాటరీ బిజినెస్‌లో అవకతవకలు చేసిన ఆ వ్యక్తి ఏకంగా లాటరీ కింగ్‌గా ఎదిగాడు. ఇక లాటరీ బిజినెస్‌లో ఏటా రూ.15 వేల కోట్ల టర్నోవర్ జరిపినట్లు అధికారులు గుర్తించారు. అయితే అతడి బిజినెస్‌లో అవకతవకలు గుర్తించడంతో రంగంలోకి దిగిన ఈడీ అధికారులు సంచలన విషయాలు కనుగొన్నారు. ఆ లాటరీ కింగ్‌కు చెందిన రూ.1000 కోట్ల ఆస్తులను అటాచ్ చేశారు. లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్.. వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్-ఈడీ అధికారుల దర్యాప్తులో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. కొన్ని నెలల క్రితం ఎలక్షన్ బాండ్ల సమాచారం బయటికి వచ్చి సమయంలో లాటరీ కింగ్ శాంటియాగో మార్టినే పేరు దేశవ్యాప్తంగా మారుమోగింది. వివిధ పార్టీలకు ఎన్నికల బాండ్ల రూపంలో ఈ లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్.. ఏకంగా 5 ఏళ్లలోనే రూ.1300 కోట్లు వివిధ రాజకీయ పార్టీలకు అందించాడు. ఇదంతా లాటరీ బిజినెస్‌తో సంపాదించిందే కావడం గమనార్హం. అయితే లాటరీ బిజినెస్‌లో మోసాలకు పాల్పడి వేల కోట్ల సంపదను కూడబెట్టినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. అంతేకాకుండా ఒక్క ఏడాదిలోనే రూ.15 వేల కోట్లు సంపాదించినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తులో వెల్లడైంది. ఈడీ దాడులతో శాంటియాగో మార్టిన్ ఆస్తులు, మోసాలు మొత్తం వెలుగులోకి వచ్చాయి.

ఫ్యూచర్ గేమింగ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థను స్థాపించిన శాంటియాగో మార్టిన్.. లాటరీల పేరుతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో 2014లో దీనిపై సీబీఐ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆ తర్వాత 2018లో శాంటియాగో మార్టిన్ సహా ఆయన బంధువులు,



ఫ్యూచర్ గేమింగ్ సొల్యూషన్స్‌లో పనిచేసిన ఉద్యోగులపై ఈడీ అధికారులు మనీలాండరింగ్ కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా ఇటీవల అతడి రూ.1000 కోట్ల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ క్రమంలోనే మరింత లోతైన దర్యాప్తు చేపట్టగా సంచలన విషయాలు బయటికి వచ్చాయి. లాటరీ బిజినెస్‌లో వచ్చిన అక్రమ సొమ్ముతో ఆస్తులు కొనేందుకు శాంటియాగో మార్టిన్ ఏకంగా 350కి పైగా బోగస్ కంపెనీలను ప్రారంభించినట్లు తేలింది. అంతేకాకుండా ఎన్నో కార్లు కొనుగోలు చేశాడు. లాటరీ టికెట్లు కొనే వారికి కచ్చితంగా లాటరీ తగిలే టికెట్లను విక్రయించి.. వారి నుంచి ఆస్తులను కొనుగోలు చేసేవాడని దర్యాప్తులో ఈడీ అధికారులు గుర్తించారు. అంతేకాకుండా.. తన బంధువులు, ఫ్రెండ్స్‌ను లాటరీ డిస్ట్రిబ్యూటర్లుగా నియమించాడు. వీళ్లు ప్రైజ్ విన్నింగ్ లాటరీ టికెట్లను తమ వద్దే ఉంచుకుని మిగతా టికెట్లను మాత్రమే అమ్మేవారు.

ఈడీ అధికారుల తనిఖీల్లో అలాంటి వందలాది టికెట్ల కట్టలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇక ఈడీ అటాచ్ చేసిన ఆస్తుల్లో కొన్నింటిని శాంటియాగో మార్టిన్ అమ్మేసినట్లు అధికారులు గుర్తించారు. లాటరీ టికెట్లు విక్రయించి.. ఫ్యూచర్ గేమింగ్ సంస్థ ఏడాదికి రూ.15వేల కోట్ల ఆదాయాన్ని పొందినా.. ప్రభుత్వానికి మాత్రం చాలా తక్కువ మొత్తంలో లాభాలను చూపించిందని ఈడీ వర్గాలు తెలిపాయి. ఇక ఈ ఫ్యూచర్ గేమింగ్ కంపెనీకి సిక్కిం ప్రభుత్వ లాటరీ స్కీమ్ నుంచే భారీగా లాభాలు వచ్చాయని.. ఆ తర్వాత స్థానంలో పశ్చిమ బెంగాల్ ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.

భారత్‌కు పొరుగున ఉన్న మయన్మార్‌లో సాధారణ కూలీ అయిన శాంటియాగో మార్టిన్.. 1988లో భారత్‌కు వచ్చాడు. తమిళనాడులో లాటరీ వ్యాపారం ప్రారంభించి కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు విస్తరించాడు. ఆ తర్వాత ఈశాన్య భారతదేశానికి మారిన శాంటియాగో మార్టిన్.. అక్కడ ప్రభుత్వ లాటరీ స్కీమ్‌లతో బిజినెస్ మొదలుపెట్టాడు. కొన్నేళ్లకు భూటాన్, నేపాల్‌లోనూ తన బిజినెస్‌లను విస్తరించాడు. ఆ తర్వాత స్థిరాస్తి, నిర్మాణ, టెక్స్‌టైల్, ఆతిథ్య రంగాల్లోకి అడుగుపెట్టి.. ఫ్యూచర్ గేమింగ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభించాడు. ఈ సంస్థకు వరల్డ్ లాటరీ అసోసియేషన్‌లో సభ్యత్వం కూడా ఉండటం గమనార్హం. ఈ కంపెనీ ఆన్‌లైన్ గేమింగ్, క్యాసినో వంటి వాటిని కూడా నిర్వహిస్తుంది. ఇక ఈ సంస్థ నుంచి వచ్చిన డబ్బుతో 2019-2024 మధ్య రూ.1300 కోట్ల ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసి.. వివిధ పార్టీలకు విరాళంగా ఇచ్చినట్లు ఇటీవల వెల్లడైంది. డీఎంకే, టీఎంసీ వంటి పార్టీలకు రూ.వందల కోట్ల విరాళాలను శాంటియాగో మార్టిన్ అందినట్లు తెలిసింది.

# ప్రాణాలు తీసిన పబ్జీ..

పబ్జీ గేమ్ ముగ్గురు పిల్లల ప్రాణాలు తీసింది. రైలు పట్టాలపై కూర్చొని.. చెవిలో హెడ్‌ఫోన్స్ పెట్టుకుని.. పక్కన ఏం జరుగుతుందో తెలియకుండా లోకాన్ని మరిచిపోయిన ఆ ముగ్గురు బాలురు.. క్షణాల్లోనే లోకాన్ని విడిచివెళ్లిపోయారు. పట్టాలపై పబ్జీ గేమ్ ఆడుతుండగా.. వేగంగా వచ్చిన రైలు వారిని ఢీకొట్టడంతో ముగ్గురూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు.. సంఘటనా స్థలానికి చేరుకుని.. ఆ ముగ్గురు బాలుర ఆచూకీ గుర్తించి.. వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

పబ్జీ గేమ్. ఇది సరదాగా ఆడే ఆట అయినప్పటికీ.. ఈ పబ్జీ గేమ్‌కు బానిసైన వారి పరిస్థితి ఎలా ఉండేదో మనం ఇప్పటికే చాలా సంఘటనల్లో చూశాం.

పగలు, రాత్రి తేడా లేకుండా పబ్జీ గేమ్ ఆడుతూ.. అందులోనుంచి బయటికి రాలేక అదే ఉచ్చులో చిక్కుకున్న వారిని మనం చాలా మందిని చూశాం. అయితే తేజాగా ఇదే పబ్జీ గేమ్ ముగ్గురు బాలుర ప్రాణాలు తీసింది. చెవిలో ఇయర్ ఫోన్స్ పెట్టుకుని.. రైలు పట్టాలపై కూర్చొని పబ్జీ ఆడుతున్న ముగ్గురు బాలురను అటు వైపు పట్టాల పైనుంచి వచ్చిన రైలు ఢీకొనడంతో వారు స్పాట్‌లోనే మృతిచెందిన ఘటన బీహార్‌లో సంచలనంగా మారింది. ఈ ఘటనతో అప్రమత్తమైన పోలీసులు, రైల్వే సిబ్బంది.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పిలుపునిచ్చారు.

పాట్నాలోని పశ్చిమ చంపారన్ జిల్లాకు చెందిన ముగ్గురు బాలురు.. నార్కటియాగంజ్-ముజఫర్‌పూర్ రైల్వే మార్గంలో పట్టాలపై కూర్చున్నారు. అయితే వారు పబ్జీ ఆడుతుండగా అదే మార్గంలో వచ్చిన రైలు.. వారిని ఢీకొట్టుకుంటూ వెళ్లింది. దీంతో వారు ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. వారు ముగ్గురు చెవుల్లో ఇయర్‌ఫోన్స్ పెట్టుకొని ఉండడం వల్ల.. పట్టాలపై వస్తున్న రైలును వారు గమనించకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ రైలు ప్రమాదంలో చనిపోయిన వారిని ఫర్కాన్ ఆలం, సమీర్ ఆలం, హబీబుల్లా అన్సారీగా గుర్తించినట్లు తెలిపారు.

ఇక ఆ ముగ్గురు బాలుర మృతికి సంబంధించిన విషయాన్ని వారి కుటుంబాలకు సమాచారం అందించారు. వారి మృతదేహాలను పోస్ట్‌మార్టం చేసేందుకు తరలించినట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ జరుపుతున్నట్లు వెల్లడించారు. అయితే ఇటీవల కొందరు వ్యక్తులు.. ఇలా సురక్షితం కాని ప్రదేశాల్లో హెడ్‌సెట్ పెట్టుకుని.. పక్కన ఏం జరుగుతుందో పట్టించుకోకుండా ఉండడం వల్ల వారి ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలుగుతోందని పోలీసులు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు అలర్ట్‌గా ఉండాలని తల్లిదండ్రులు, అధికారులు తమ పిల్లలకు అవగాహన కల్పించాలని పోలీసులు సూచించారు.

# కెసిఆర్ పాలనపై నోరుపారేసుకునే వారికి

**జాతీయ నేరగణాంక నివేదిక చెంపపెట్టు**

**ఎక్స్ వేదికగా హరీష్ రావు వెల్లడి**

హైదారబాద్:కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి జాతీయ నేర గణాంక విభాగం నివేదిక చెంపపెట్టు సమాధానమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14వ స్థానానికి పరిమితమైందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు రికార్డు ఉస్థాయిలో 95.84 శాతం తగ్గాయని చెప్పారు. రైతును రాజును చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితమని చెప్పారు. కేసీఆర్‌కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్‌కు ఉన్నది కేవలం ఓటు బంధం మాత్రమేనని విమర్శించారు. '2014లో 1347 రైతు ఆత్మహత్యలు నమోదు కాగా, 2023 నాటికి 56కి తగ్గుదల. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14 వ స్థానికి పరిమితం. 2023లో దేశవ్యాప్తంగా 10,786 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోగా అందులో తెలంగాణ వాటా కేవలం 0.51 శాతం. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు రికార్డు స్థాయిలో 95.84 శాతం తగ్గుదల. ఇవి మాటలు కాదు, కేసీఆర్ తిరగరాసిన రికార్డులు, కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్న వాస్తవాలు అన్నారు. రైతును రాజు చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, వారు చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితం అన్నారు. స్వరాష్ట్రంలో ఒక్కో పథకంతో వ్యవసాయరంగానికి జీవం పోశారు. సాగును బాగు చేశారు. రుణమాఫీతో రైతన్నకు ధీమా దొరికింది. రైతు బంధు బంధువు అయ్యింది. రైతు బీమా కొండంత భరోసా ఇచ్చింది. 24 గంటల ఉచిత విద్యుత్తు వెలుగులు నింపింది. పంట కొనుగోళ్లతో ప్రోత్సాహం అందింది. కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగునీటి గోస తీరింది. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ జరిగింది. భూగర్భ జలాలు ఉబికి బీడు భూములను పంట పొలాలుగా మార్చింది. ఉమ్మడి పాలనలో నిత్య దుర్భిక్షం, సాగు విధ్వంసం, వలసల దురవస్థ, ఆత్మహత్యల దౌర్భాగ్యం. .తెలంగాణ. స్వరాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులతో సుజలమై, ధాన్యపురాశులతో సుఫలమై, సాగుభూమి సస్యశ్యామ లమై.. కేసీఆర్ పాలనలో విరాజిల్లింది తెలంగాణ. తెలంగాణను అన్నంగిన్నెగా దేశానికే ఆదర్శంగా నిలిపింది కేసీఆర్. ఆత్మహత్యల తెలంగాణను, అన్నపూర్ణగా మార్చింది కేసీఆర్. కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి ఇది చెంపపెట్టు సమాధానం.

# దుమ్మురేపిన వందేభారత్ స్లీపర్..




ప్రస్తుతం నడుస్తోన్న ఛైర్‌కార్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. రెండేళ్ల కిందట మోదీ ప్రభుత్వం వీటిని పట్టాలెక్కించింది. 100 శాతానికిపైగా ఆక్యుపెన్సీతో నడుస్తోన్న ఈ రైళ్లు.. గమ్యానికి తొందరగా చేరుస్తున్నాయి. దీంతో ఎక్కువ మంది ఇందులో ప్రయాణానికి మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం ఈ రైళ్లు 700 నుంచి 800 కిలోమీటర్ల దూరంలోని స్టేషన్ల మధ్య నడుస్తున్నాయి. త్వరలోనే వందే భారత్ స్లీపర్ రైలు రాబోతోంది.

కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన సెమీ-హైస్పీడ్ రైలు వందేభారత్ ఎక్స్‌ప్రెస్. ప్రస్తుతం ఛైర్‌కార్‌తోనే నడుస్తుండగా.. త్వరలోనే స్లీపర్ రైళ్లు పట్టాలెక్కనుంది. ఇందుకు సంబంధించిన ట్రయల్ రన్ కొనసాగుతోంది. వేగాన్ని క్రమక్రమంగా పెంచేందుకు చేపడుతోన్న పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 180 కిలోమీటర్ల వేగం అందుకుంది. ఈ మేరకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఓ వీడియోను ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. అందులో వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ రైలు 180 కి.మీ. వేగంతో దూసుకెళ్లింది. అయితే, అంత వేగంలోనూ సీటు వద్ద ఉన్న ట్రేపై ఉంచిన గ్లాసులో చుక్క నీరు కూడా తొణకలేదు.

ప్రస్తుతం, ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సూచనల మేరకు రాజస్థాన్‌లోని కోటా డివిజన్‌లో ఈ ట్రయల్ రన్ నిర్వహించారు. జనవరి 1న రైలును 130 కి.మీ. వేగంతో నడిపారు. ఆ తర్వాత దీన్ని క్రమంగా 140 కి.మీ., 150 కి.మీ., 160 కి.మీ.లు పెంచారు. తాజాగా గురువారం ఈ వేగం గంటకు 180 కిలోమీటర్లకు చేరుకుంది. కోటా నుంచి లబాన్ స్టేషన్ల మధ్య రైలు 180 కి.మీ. వేగంతో ప్రయాణించింది. ట్రయల్ రన్‌లో సాధారణ ప్రయాణికులతో సమానంగా ఉండే బరువును రైల్లో ఉంచారు. విభిన్నమైన ట్రాక్ పరిస్థితుల్లో దీన్ని పరీక్షించారు. ఈ ట్రయల్స్ వచ్చే నెలలోనూ కొనసాగుతాయని రైల్వే అధికారులు వెల్లడించారు.

వాస్తవానికి డిసెంబరులోనే వందే భారత్ రైలు ట్రయల్ రన్ ప్రారంభమైంది. మధ్యప్రదేశ్‌లోని కజురహో నుంచి ఉత్తర్‌ప్రదేశ్

లోని మహోబా రైల్వే స్టేషన్ల మధ్య రెండు రోజుల పాటు స్లీపర్ రైలుకు ట్రయల్ రన్ నిర్వహించారు.

మొత్తం 16 బోగీలతో వందే భారత్ స్లీపర్ రైళ్లను నడపనున్నారు. ఇందులో 10 థర్డ్ ఏసీ, 4 సెకండ్ ఏసీ, ఒక ఫస్ట్ ఏసీ బోగీ ఉంటుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. సీటింగ్‌తో పాటు లగేజీ కోసం రెండు బోగీలు అదనంగా అందుబాటులో ఉంటాయి. మరో రెండు నెలల్లో స్లీపర్ రైళ్లను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్న రైల్వే

శాఖ తొలి దశలో 10 రైళ్లను ప్రవేశపెట్టనుంది.




## ఆమెతో కలిసి వర్క్ చేయడం ఎంతో ఆనందం

### మన శంకరవరప్రసాద్ గారు శశిరేఖ పాత్రను పరిచయం చేసిన అనిల్ రావిపూడి

అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్ర కథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' . చిరుతో పాటు ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌లో ఉంది. తాజాగా దర్శకుడు ఓ అప్‌డేట్ షేర్ చేశారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో చిరంజీవి సరసన నయనతార నటిస్తోన్న విషయం తెలిసిందే. ఆమె పాత్రను పరిచయం చేస్తూ అనిల్ ఓ పోస్టర్ పంచుకున్నారు. ఈ సినిమాలో నయనతార శశిరేఖ పాత్రలో నటిస్తున్నట్లు దర్శకుడు తెలిపారు. ఆమెతో కలిసి వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెచ్చారని తెలిపారు. దసరా సందర్భంగా మరో సర్‌ప్రైజ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది.

ప్రస్తుతం ఓ ప్రత్యేక సెట్‌లో పాటల చిత్రీకరణ జరుగుతోంది. ఈ పాటలు చిరు కెరీర్‌లోనే సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని టీమ్ గతంలోనే తెలిపింది. 2026 సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 5 నుంచి వెంకటేశ్ ఈ షూటింగ్‌లో భాగం కానున్నారు.





## ఇంటిదైన బాలికా వధు చిన్నారి అవికాగోర్

'చిన్నారి పెళ్లికూతురు'గా విశేష గుర్తింపుపొందిన నటి అవికా గోర్ వివాహబంధంలోకి అడుగుపెట్టారు. సెప్టెంబర్ 30న తన ప్రియుడు మిళింద్ చద్వానీని వివాహమాడారు. ఈవిషయాన్ని తెలుపుతూ తాజాగా తన పెళ్లి ఫొటోలు పంచుకున్నారు. 'బాలిక నుంచి వధువు వరకూ..' అనే క్యాప్షన్‌తో అవికా కొన్ని పిక్స్ షేర్ చేశారు. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి. అభిమానులు, సెలబ్రిటీలు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అవికాను పెళ్లాడిన మిళింద్ చద్వానీ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త. క్యాంప్ డైరీస్ పేరిట ఓ ఎన్జీవోను నెలకొల్పారు. అంతకుముందు ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. 2019లో ఓ టీవీలో ప్రసారమైన 'రోడీస్ రియల్ హీరోస్' షోతో బుల్లితెర ప్రేక్షకులను ఆకర్షించారు. కామన్ ఫ్రెండ్స్ ద్వారా కొన్నాళ్లక్రితం మిళింద్, అవికా మధ్య పరిచయం ఏర్పడింది. తర్వాత స్నేహితులయ్యారు. పెద్దల అంగీకారంతో వివాహబంధంలోకి అడుగుపెట్టారు. 'ఉయ్యాలా జంపాలా'తో హీరోయిన్‌గా ప్రయాణం మొదలుపెట్టిన అవికా తొలి ప్రయత్నంలోనే విజయం అందుకున్నారు. తర్వాత, 'సినిమా చూపిస్త మావ', 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', 'రాజుగారి గది 3' తదితర చిత్రాలతో ఆకట్టుకున్నారు. ఆమె లేటెస్ట్ మూవీ 'షణ్ముఖ' ఈ ఏడాది మార్చిలో విడుదలైంది.



## సవాళ్ల స్వీకరణలో భయపడేది లేదు

నటి దీపికా పడుకొణె సమాధానంగత కొన్ని రోజులుగా దీపికా పదుకొణెకు సంబంధించిన కొన్ని విషయాలు వైరల్‌గా మారగా... తాజాగా ఆమె వీటిపై స్పందించారు. ఇటీవల జరిగిన ఫరాఖాన్ అంశంపై ఓ మీడియా కథనానికి స్పష్టతనిచ్చారు. అలాగే తన స్వభావం గురించి మరో ఇంటర్వ్యూలో మాట్లాడారు. తాను ఎప్పుడూ, దేనికీ భయపడలేదని చెప్పారు. ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకురాలు ఫరాఖాన్, దీపికా ఒకరినొకరు ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేసుకొన్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఫరాఖాన్ ఘాటుగా స్పందించారు. దీనికి సంబంధించిన కథనాన్ని రాసిన మీడియాకు ఆమె రిప్లై పెట్టారు. సోషల్ మీడియాలో కాకుండా డైరెక్ట్‌గా మాట్లాడుకోవాలని తాను, దీపిక నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అందుకే పుట్టినరోజు శు భాకాంక్షల పోస్ట్‌లు కూడా పంచుకోమన్నారు. అలాంటివి దీపికకు నచ్చవని చెప్పారు. చిన్న విషయాలను ఇలా వివాదాస్ప దంగా మార్చొద్దని కోరారు. దీనికి దీపిక కూడా రిప్లై పెట్టారు. ఫరాఖాన్ కామెంట్సే తాను కూడా చెప్పాలనుకున్నానన్నారు. తథాస్తు.. అంటూ చేతులు జోడించిన ఎమోజీలను పంచుకున్నారు. దీంతో ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పడింది. సినిమాలకు రేటింగ్స్ ఇచ్చే ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ ఐఎండీబీ తాజాగా 26 ఏళ్ల సినిమాలకు సంబంధించిన నివేదికను విడుదల చేసింది. ఒక్కో ఏడాదిలో విశేష ఆదరణ పొందిన చిత్రాల జాబితాను పంచుకుంది. ఇందులో దీపిక నటించిన 10 చిత్రాలు ఉండడం విశేషం. దీనిపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. నా కెరీర్‌లో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. సవాళ్లను స్వీకరించడంలో భయపడలేదు. వాటికీ ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నాను. ప్రశ్నించడానికి కూడా వెనుకాడను. నా కుటుంబం, అభిమానుల సహకారం, ప్రేమాభిమానాలే నాకు విమర్శలను ఎదుర్కోగల శక్తినిచ్చాయి. ఈ నివేదిక నాలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచిందని తెలిపారు.

# గ్రామీణ నేపథ్యంలో సాగిన ఇడ్లీకొట్టు




'ఓజీ' సినిమాతోనే బాక్సాఫీస్ దగ్గర దసరా జోరు మొదలైంది. ఆ సందడిని మరింత పెంచేలా కన్నడ నుంచి... తమిళం నుంచి పండగ సినిమాలొస్తున్నాయి. అందులో భాగంగా వచ్చిన చిత్రమే 'ఇడ్లీ కొట్టు'. ధనుష్ కథానాయకుడిగా నటిస్తూ, స్వీయ నిర్మాణంలో తెరకెక్కించారు. పెద్దగా హడావుడి లేకుండానే సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. శివ కేశవులు (రాజ్‌కిరణ్) ఇడ్లీ కొట్టు అంటే ఆ ఊళ్లో ఫేమస్. ఎంతో ఇష్టంగా, మనసు పెట్టి చేసే ఆ కొట్లో ఇడ్లీలు ఎంతో రుచికరం. శివ కేశవులు కొడుకే మురళి (ధనుష్). కొత్తతరం కుర్రాడు కదా, తన తండ్రి నడుపుతున్న కొట్టుని కాస్త ఫ్రాంచైజీలా మార్చేసి, అదే పేరుతో ఇతర చోట్ల కూడా హోటల్స్‌ని ఏర్పాటు చేసి డబ్బు సంపాదించాలని ఆశపడతాడు. కానీ, తన చేతులతో చేయని ఇడ్లీలను తన పేరుతో అమ్మడానికి ససేమిరా ఇష్టపడడు శివకేశవులు. దాంతో మురళి ఉన్నతమైన జీవితం అంటూ కన్నవాళ్లని, ఉన్న ఊరుని వదిలి పట్నం బాట పడతాడు. అలా మొదలైన అతని పరుగు బ్యాంకాక్‌కి చేరుతుంది. పనుల్లో పడి కన్నవాళ్లని కూడా పట్టించుకోడు. బ్యాంకాక్‌లోనే తన బిజినెస్‌లో పార్ట్‌నర్ అయిన విష్ణువర్ధన్ (సత్యరాజ్) కూతురు మీరా (షాలిని పాండే)తో పెళ్లి నిశ్చయమవుతుంది. మరికొన్ని రోజుల్లో పెళ్లి అనగా మురళి తండ్రి శివ కేశవులు చనిపోతాడు. తండ్రి చివరి చూపు కోసం వచ్చిన మురళి తిరిగి బ్యాంకాక్ వెళ్లాడా లేదా?శివకేశవులు చనిపోయాక ఆయన ఇడ్లీ కొట్టు ఏమైంది?మురళికీ, కల్యాణి (నిత్య మేనన్)కీ మధ్య సంబంధం ఏమిటి?మీరాతో అతని పెళ్లి జరిగిందా? తదితర విషయాలను తెరకెక్కించారు.

సొంతూరుకి వెళ్లామంటే అక్కడ కనిపించే ప్రతి చెట్టు, కొట్టు, బడి, గుడి, తారసపడే వ్యక్తులు, పలకరింపులు... ఇలా ప్రతిదీ ఓ కథ చెబుతానంటుంది. ప్రతి జ్ఞాపకం ఓ సినిమానే. ధనుష్ కూడా తాను పుట్టి పెరిగిన ఊరికి వెళ్లినప్పుడు మెదిలిన జ్ఞాపకాలు... అక్కడి ఒక సాధారణ ఇడ్లీ కొట్టు స్ఫూర్తితోనే ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్టు ఆరంభంలోనే ప్రకటించాడు. నిజ జీవిత పాత్రలు, సంఘటనల నుంచి వచ్చిన ఈ కథతో వెంటనే కనెక్ట్ అయిపోతారు. ముఖ్యంగా ఉన్న ఊరునీ, కన్నవాళ్లనీ వదిలి పరుగులు పెడుతున్న ప్రతి ఒక్కరికీ తెరపై తమ జీవితాన్ని చూసుకున్నట్టే అనిపిస్తుంది. మనవైన మూలాల్ని ఆవిష్కరించే ఇలాంటి కథలకు ప్రేక్షకుల్ని కనెక్ట్ చేయడం సులభమే కావొచ్చు కానీ, ఆ కథని రెండున్నర గంటలపాటు అంతే ఆసక్తికరంగా నడిపించడంలోనే అసలైన సవాళ్లు ఉంటాయి. ఈ విషయంలో ధనుష్ ప్రథమార్థం వరకూ విజయవంతమయ్యారు. సెకండాఫ్‌లో ఆయన కథని మరో దారి పట్టించినట్టు అనిపిస్తుంది. దాదాపు సన్నివేశాలు ఆకాశ్ (అరుణ్ విజయ్) ఈగో చుట్టూనే సాగడంతో అదొక కథ, ఇదొక కథ అన్న భావన కలుగుతుంది. మళ్లీ పతాక సన్నివేశాలతో అసలైన ఇడ్లీ కొట్టు కథలోకి వచ్చేసినట్టు అనిపిస్తుంది. ఆరంభ సన్నివేశాలతోనే ధనుష్ సొంతూరుకి తీసుకెళ్లి కూర్చోబెట్టాడు. శివ కేశవులు చనిపోవడంతో కథ ఆసక్తికరంగా మారుతుంది. తండ్రి నడిపిన ఇడ్లీ కొట్టుని మురళి ఏం చేశాడు? దానిపై ఓ నిర్ణయానికొచ్చాక అతను ఎలాంటి పాట్లు పడ్డాడు? శివ కేశవులు చేసినంత రుచిగా ఇడ్లీలు చేయడం ఎలా సాధ్యమైందనే విషయాలు సినిమాకి కీలకం. ఇడ్లీ కొట్టుని మళ్లీ కొత్తగా నిర్మించుకోవాల్సి రావడం, ఆ సంఘటనని ఎ÷–లాష్‌బ్యాక్‌లో తల్లిదండ్రులతో ముడిపెట్టడం తరహా సన్నివేశాలు మళ్లీ సినిమాని అసలైన కథలోకి తీసుకొచ్చినట్టు అనిపిస్తాయి. ఉన్న ఊరు, కన్న తల్లిదండ్రులతో ముడిపడిన ఈ తరహా కథల్ని ఒకొక్కరు ఒక్కో శైలిలో ఆవిష్కరించారు. 'ఇడ్లీ కొట్టు'తో ధనుష్ చేసిన ఆ ప్రయత్నం చాలావరకూ ఆకట్టుకుంటుంది.

కథానాయకుడు ధనుష్ నటన ఆకట్టుకుంటుంది. మురళి పాత్రలో ఒదిగిపోయారు.

టీనేజ్ యువకుడిగా కొన్ని సన్నివేశాల్లో కనిపించిన ఆయన, ఆ తర్వాత కార్పొరేట్ అవతారంలోనూ, ప్లలెటూరి యువకుడిగానూ చాలా సహజంగా నటించారు. ప్లలెటూరి యువతి కల్యాణి పాత్రలో నిత్యమేనన్ అత్యంత సహజంగా కనిపించారు. ట్రెండీగా కనిపించే మీరా పాత్రని షాలినీపాండే పోషించారు. పతాక సన్నివేశాల్లో ఆమె పాత్ర కీలకం. శివ కేశవులుగా రాజ్‌కిరణ్ మంచి పాత్రని పోషించారు. తల్లి పాత్రలో గీతా కైలాసం కనిపిస్తారు. అరుణ్ విజయ్, సత్యరాజ్ పాత్రలు కథలో కీలకం.

## ప్రకాశ్,సింగర్ సైంధవిల వైవాహిక బంధానికి తెర

### పరస్పర అవగాహనతో విడాకులు



ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్, సింగర్ సైంధవి వైవాహిక బంధంగా ముగిసింది. ఇద్దరు గత కొద్దిరోజుల కిందట విడిపోతున్నామని సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఇద్దరు పరస్పర అంగీకారంతో విడాకుల కోసం దరఖాస్తు చేసుకోగా.. విచారణ జరిపిన చెన్నైలోని ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది. ఇద్దరు గత కొద్దిరోజుల కిందట విడిపోతు న్నామని సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఇద్దరు పరస్పర అంగీకారంతో విడాకుల కోసం దరఖాస్తు చేసుకోగా.. విచారణ జరిపిన చెన్నైలోని ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది. దాంతో దాదాపు 12 సంవత్సరాల వైవాహిక బంధం ముగిసిపోయింది. ఇద్దరు గతకొంతకాలంగా వేర్వేరుగా ఉంటూ వస్తున్నారు. ఈ ఏడాది మార్చి 24న చెన్నైలోని మొదటి అదనపు ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయమూర్తి సెల్వ సుందరి ఆరు నెలల గడువు గడువు ఇచ్చారు. అయితే, సెప్టెంబర్ 25న మరోసారి పిటిషన్ విచారణకు వచ్చింది. జీవీ ప్రకాశ్, సైంధవి ఇద్దరూ స్వయంగా కోర్టుకు హాజరై విడిపోవాలన్న నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని కోర్టుకు తెలిపారు.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,